జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 140 | హైదరాబాద్, మార్చి 12 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




## కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా బంపర్ ఆఫర్‌తో...
# కోచింగ్ సెంటర్లకు పూర్వ వైభవం..!

తెలంగాణలో కొలువుల జాతరతో కోచింగ్ సెంటర్లు బిజీ బిజీ అయిపోతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా బంపరాఫర్‌తో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించడమే కాదు, కరోనా ఎఫెక్ట్‌తో మూతపడిన కోచింగ్ సెంటర్లకు జీవం పోసింది. ఉద్యోగార్థులు పెద్ద సంఖ్యలో వచ్చి చేరుతుండటంతో కొత్త బ్యాచ్‌లు మొదలవుతున్నాయి. నో బ్రేక్ అన్నట్టు పగలూ సాయంత్రం జరుగుతున్న క్లాసులతో కోచింగ్ సెంటర్లలో ఒకటే సందడి కనిపిస్తోంది. అభ్యర్థుల రష్‌తో కొత్త కోచింగ్ సెంటర్లూ వెలుస్తున్నాయి. 90 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చేసిన ప్రకటన నిరుద్యోగులకు ఉగాదిని ముందే తెచ్చింది. వేచి చూస్తున్న తరుణం రానే రావడం వారిలో కొత్త జోష్‌ను నింపింది. ఏజ్ లిమిట్ పెంచడంతో ఉద్యోగాల కోసం పోటీ ఎక్కువగానే ఉంది. హైదరాబాద్‌తో పాటు తమ సమీప పట్టణాల్లో ఉన్న కోచింగ్ సెంటర్లలో ఉద్యోగార్థులు చేరుతున్నారు. వీరి సంఖ్య పెరుగుతుండటంతో కొత్త బ్యాచ్‌లు, కొత్త సెంటర్లు మొదలవుతున్నాయి. టైమ్ చెప్పి మరీ ఉద్యోగాల భర్తీ ప్రకటన చేశారు సీఎం కేసీఆర్. 91 వేల 142 పోస్టులు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు తీపి కబురు చెప్పారు. వాటిలో 80,039 కొత్త నియామకాలు. 95 శాతం స్థానిక రిజర్వేషన్లు. ఉద్యోగార్థుల గరిష్ఠ వయో పరిమితి పదేళ్లు పెంచుతున్నట్టు ప్రకటించారు. ఇక నోటిఫికేషన్ రావడమే ఆలస్యం. కేసీఆర్ ప్రకటనతో నిరుద్యోగుల్లో హుషార్ వచ్చింది. కోచింగ్ సెంటర్లలో కోలాహలం మొదలైంది. 80 వేల పైచిలుకు ఉద్యోగాల భర్తీ తమకు చాలా మంచి ఆపర్చునిటీ అని పట్టభద్రులు చెబుతున్నారు. ఉద్యోగాలకు ఏజ్ లిమిట్ పెంచడంతో పోటీ పడే అభ్యర్థుల సంఖ్య పెరిగింది. దీంతో ఉన్నవాటికి తోడు కొత్త కోచింగ్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కోచింగ్ సెంటర్లలో సందడి మొదలైంది. డిపార్ట్‌మెంట్ల వారీగా భర్తీ చేసే ఉద్యోగాల వివరాలను కూడా ప్రభుత్వం ప్రకటించింది.

(మిగతా 2లో..)

# తెలంగాణలో విద్యాయజ్ఞం..
## మన ఊరు - మన బడితో శ్రీకారం: మంత్రి సబితాఇంద్రారెడ్డి
### రూ.కోటి విరాళమిస్తే..స్కూల్‌కు దాత పేరు నామకరణం..



హైదరాబాద్,: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో విద్యా యజ్ఞం మొదలైందని, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేశామని, కేజీ టూ పీజీ వరకు ఉచిత నాణ్యమైన విద్య అందిస్తున్నామని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో 'మన ఊరు మన బడి మన బస్తీ మన బడి' పథకంపై సభ్యులు రవిశంకర్ సుంకె, మర్రి జనార్ధన్‌రెడ్డి, బాపూరావు రాథోడ్, జైపాల్ యాదవ్, వివేకానంద, జాఫర్ హుస్సేన్ తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

**12 అంశాలతో, 3ఏండ్లలో పథకం పూర్తి..**

ఈ సందర్భంగా సబితా మాట్లాడుతూ.. కార్యక్రమం క్రింద 12 అంశాలను చేపట్టామని నీటి సరఫరా, టాయిలెట్లు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులూ సిబ్బందికి ఫర్నిచర్, పాఠశాల అంతటికి పెయింటింగ్, పెద్ద చిన్న తరహా మరమ్మతులు, గ్రీన్ చాక్ బోర్డులు, ప్రహరీ గోడలు, వంటశాల షెడ్లు, శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల స్థానే కొత్త తరగతి గదులు, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు, వాటిల్లోనే డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేసేందుకు కేబినేట్ సబ్‌కమిటీ కూడా ఆమోదం తెలిపిందన్నారు. ఈ పథకం ద్వారా మూడు దశల్లో స్కూళ్లను ఆధునీకరించనున్నామని, ఇందుకోసం మొత్తం రూ. 7289.54కోట్ల బడ్జెట్‌తో 26,065 పాఠశాలల్లో చేపట్టనున్నట్టు తెలిపారు. మొదటి దశలో రూ. 3497.62 కోట్ల అంచనా బడ్జెట్‌తో 9,123 స్కూళ్లను తీసుకున్నామన్నారు. మొదటి దశలోనే 60 శాతం విద్యార్థులు కవర్ అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో

(మిగతా 2లో..)

## బీజేపీ ఎమ్మెల్యేల..
# పిటీషన్‌పై స్టే ఇవ్వలేం: హైకోర్టు



హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాల నుంచి తమను సస్పెండ్ చేయడాన్ని సవాలు చేస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో వాదనలు ముగిసిన తర్వాత, ఇరు పక్షాల వాదనాలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసిన విషయం విధితమే.అయితే తాజాగా బీజేపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్ ఎత్తివేయాలనే అంశంపై హైకోర్టు శుక్రవారం తీర్పును వెలవరించింది. బీజేపీ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటీషన్‌పై స్టే ఇవ్వలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. సస్పెనక్షన్‌పై స్టే ఇవ్వడానికి రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం నిరాకరించింది. మరి సస్పెండ్ అయిన ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు రాజాసింగ్, ఈటల రాజేందర్, రఘునంద్‌రావు హైకోర్టు తీర్పుపై ఎలా స్పందిస్తారో చూడాలి. ఇదిలా ఉంటే తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు మార్చి 7న ప్రారంభంకాగా, అదేరోజు ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే బడ్జెట్ ప్రసంగానికి విఘాతం కలిగిస్తున్నారన్న కారణంగా బీజేపీ ఎమ్మెల్యేలు.. రాజాసింగ్, రఘునందన్‌రావు, ఈటల రాజేందర్‌ను బడ్జెట్ సెషన్ మొత్తం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిని సవాలు చేస్తూ ఆ ముగ్గురు హైకోర్టును ఆశ్రయించడంతో తాజాగా కోర్టు ఈ తీర్పును ఇచ్చింది.

# పంచాయతీరాజ్ వ్యవస్థే ముఖ్యం



అహ్మదాబాద్ : గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధించాలంటే పంచాయతీరాజ్ వ్యవస్థ చాలా ముఖ్యమన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ. గుజరాత్ టూర్ లో ఉన్న ఆయన.. అహ్మదాబాద్ లో జరిగిన మహా పంచాయత్ సమ్మేళనంలో మాట్లాడారు. లక్షన్నర మంది ప్రజాప్రతినిధులు కలిసి గుజరాత్ అభివృద్ధిపై చర్చించాలని పిలుపునిచ్చారు. ఉదయం గుజరాత్ చేరుకున్న ఆయన.. ఎయిర్ పోర్టు నుంచి పార్టీ ఆఫీసు వరకు రోడ్ షో చేశారు.



## పాక్‌లో పడిన ఇండియన్ క్షిపణి
### సాంకేతిక లోపమన్న భారత్

న్యూఢిల్లీ: భారత్‌కు చెందిన సూపర్‌సోనిక్ క్షిపణి పాకిస్థాన్‌లో పడింది. పంజాబ్, రాజస్థాన్ సరిహద్దు ప్రాంతమైన హర్యానాలోని సిర్సా నుంచి బుధవారం సాయంత్రం ప్రయోగించిన పేలుడు పదార్థంలేని సూపర్‌సోనిక్ క్షిపణి తమ భూభాగంలోని 124 కిలోమీటర్ల పరిధిలో పడిందని పాకిస్థాన్ ఆరోపించింది.

(మిగతా 2లో..)

# 2024లోనే మహా సంగ్రామం..
## మోడీకి ప్రశాంత్ కిశోర్ కౌంటర్..





అహ్మదాబాద్:భారత్ కోసం మహా సంగ్రామం 2024లోనే జరుగుతుందని, ఈ నాలుగు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చినంత మాత్రాన.. మళ్లీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో.. బీజేపీ గెలుస్తుందనేది మోడీ భ్రమ అని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ఈ నాలుగు రాష్ట్రాలు భవిష్యత్తును నిర్ణయించలేవన్నారు. 2024 సార్వత్రిక తీర్పును ప్రజలు 2022లోనే ఐదు రాష్ట్రాల అసెంబ్లి ఎన్నికల్లో వెల్లడించారని మోడీ చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదన్నారు. మోడీ చేసిన వ్యాఖ్యలు.. ప్రతిపక్షాలను ప్రజల్లో మరింత బలహీనం చేసే ఎత్తుగడే అని విమర్శించారు. 2024 ఎన్నికలు.. అదే ఏడాదిలో విజయాన్ని వెల్లడిస్తాయన్నారు.ఈ విషయం సాహెబ్ (మోడీ)కి తెలుసు అన్నారు. కానీ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల ఆధారంగా తమ పార్టీ వైపు అందర్నీ మళ్లించేందుకు ప్రధాని తెలివైన ఆలోచనా ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు ఎవరూ ఆకర్షితులు కావొద్దని, తప్పుదోవ పట్టించే రీతిలో ఆ వ్యాఖ్యలుఉన్నట్టు పీకే తెలిపారు.లోక్ సభ ఎన్నికలపై ఈ ఎన్నికల ప్రభావం ఉండదని తేల్చి పారేశారు.

# ఆందోళన అవసరం లేదు.. కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు: డా.ఎంవీ రావు




హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారని, ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యశోద ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఎంవీ రావు స్పష్టం చేశారు. సీఎంకు ఏటా ఫిబ్రవరిలో సాధారణ చెకప్ చేస్తామని చెప్పారు. గత రెండు రోజుల నుంచి బలహీనంగా ఉన్నట్లు సీఎం చెప్పారు. ఎడమ చేయి, ఎడమ కాలు కొంచెం నొప్పిగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్‌కు సాధారణ పరీక్షలతో పాటు ప్రివెంటివ్ చెకప్ కింద మరికొన్ని పరీక్షలు నిర్వహించామని డాక్టర్ ఎంవీ రావు పేర్కొన్నారు. కేసీఆర్‌కు సిటీ స్కాన్, యాంజియోగ్రామ్ పరీక్షలు చేశామన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఎంవీ రావు స్పష్టం చేశారు.స్వల్ప అస్వస్థతకు గురైన కేసీఆర్ తన కుటుంబ సభ్యులతో శుక్రవారం ఉదయం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి చేరుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఆయనకు యాంజియోగ్రామ్, సిటీ స్కాన్‌తో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్‌కు యాంజియోగ్రామ్ పరీక్షలు పూర్తయినట్లు ఎంవీ రావు స్పష్టం చేశారు. యాంజియోగ్రామ్ టెస్ట్ నార్మల్‌గా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఎలాంటి బ్లాక్స్ లేవని డాక్టర్లు తెలిపారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమారుడు కేటీఆర్, మనుమడు హిమాన్షు, కూతురు కవిత, అల్లుడు అనిల్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ సంతోష్ కుమార్‌తో పాటు పలువురు ఉన్నారు.



## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న గరికపాటి...



ఆత్రేయపురం (ప్రజాపాలన ప్రతినిధి) :తూర్పుగోదవరిజిల్లా కొత్తపేట నియోజకవర్గం కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని సతేసమేతంగా దర్శించుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ శ్రీశ్రీశ్రీ గరికపాటి నరసింహారావు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు,ఆ లయకార్య నిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణ రాజు ఆలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు.ఆలయ అ్చకులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గరికిపాటి నరసింహారావు కు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు..

## బిజెపి సంబరాలు



సత్తైనపల్లి ప్రజాపాలన ప్రతినిధి : తాను మొక్కుకొన్న మొక్కుబడి 108 కొబ్బరికాయలను,సత్తైనపల్లి పట్టణంలోని,వడ్డవల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో, ధ్వజస్తంభం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టిన సత్తెనపల్లి పట్టణంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ ఛందోలు వెంకటమల్లికార్జునరావు గారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను బీజేపీ కనుక ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధిస్తే పై మొక్కుబడి మొక్కుకొన్నాను అని ఈ మొక్కుబడిని ఈ రోజు అనగా ది.11.03.22 ఉదయం9.30 నిమిషాలకు ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పై మొక్కుబడిని పట్టణ బీజేపీ నాయకులతో వెళ్లి తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సత్తెనపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ధమ్మలాపాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కట్టా శంకరరావు, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ పులిపాటి శ్రీరామమూర్తి ,శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు,శ్రీ కూరపాటి బసవయ్య మరియు బీజేపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు శ్రీ తాడువాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ కీ టి.వి డైరీని ఆవిష్కరించిన పి. గన్నవరం ఎం ఎల్ ఏ చిట్టిబాబు



తూర్పుగోదావరి( ప్రజా పాలన ప్రతినిధి) :అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పి. గన్నవరం శాసన సభ్యులు కొండేటి చిట్టిబాబు, పలువురు జెడ్పీటీసీ లు, ఎంపిపి లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ ల సమక్షంలో మాస్టర్ కీ టి.వి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహా సంస్థల చైర్మన్ కె. శివభాగ్యరావు సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత, సామాజిక వేత్త, స్నేహ పూర్వపు ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఇంజనీర్ పొలమూరి ప్రసాదరావు స్నేహ సంస్థల విస్తృతసేవలు వివరించారు. బహుజనులకు సేవాలందించడంలో స్నేహ సంస్థలు ఎప్పుడూ ముందుంటాయన్నారు.

## కోసూరి కిడ్నీ, స్కిన్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో చర్మ వ్యాధుల మెగా వైద్య శిబిరం

నరసరావుపేట. మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి :కారంపూడి స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13వ తేదీన కోసూరి కిడ్నీ, స్కిన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా చర్మవ్యాధుల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ కోసూరి తరణి తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని చుట్టుపక్క ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చర్మ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ తరణి మాట్లాడుతూ వైద్య శిబిరం లో పేద ప్రజలందరికీ ఉచితంగా గా టెస్ట్ లు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈనెల 13వ తారీఖున ఆదివారం నాడు ఈ మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ నాయుడు వసంతరావు మరియు యం.సత్యనారాయణ ప్రారంభిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోనీ వారి సమస్యలకు స్వస్తి పలకాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల క్రమశిక్షణ...భవితకు రక్షణ...



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: విద్యార్థులు సమయ స్ఫూర్తితో వ్యవహరించి ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీ.జి.సీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక టౌన్ హై స్కూల్ నందు సాజీస్ కౌన్సెలింగ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పలు అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవాలన్న తపన,కష్టపడే మనస్తత్వం,లక్ష్యం చేరుకోవాలన్న పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చున్నారు. విద్యార్థులకు జీవన నైపుణ్యాలు గూర్చి, సమాజములో నెలకొన్న పరిస్థితుల గూర్చి,కుటుంబ పరిస్థితులగూర్చి, శక్తి సామర్థ్యాలు మరియు బలహీనతలు ఏ విధంగా అధిగమించాలి గూర్చి,ఉన్నత చదువులపై అవగాహన,అభివృద్ధి లక్ష్యాలు కేరీర్ ప్రణాళిక రూపకల్పన మొదలగు అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు హైస్కూల్ దశలోనే పరిజ్ఞానం పెంపొందించుకుంటూ సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా ఉపాధ్యాయులు దృష్టి సాధించాలన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులను నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న సాజీస్ కౌన్సెలింగ్ సెంటర్ సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జె.సూర్యవతి (సైకాలజిస్ట్) డాక్టర్ మల్లి భాస్కర రావు,బర్ల ఫౌండేషన్ సీతారత్నం నిర్భయ అసోసియేషన్ లక్ష్మి, కె.వి.వి.ఎస్ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు..

## పార్స్ తాడికొండ జడ్పీటీసిగా కర్రి కాంతారావు



మార్చి 10 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) గుంటూరు జిల్లా తాడికొండ జడ్పీటీసి గా కర్రి కాంతారావు నియమితులయ్యారు. ఈ మేరకు కటికల రవి కుమార్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్, కర్రి కాంతారావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ఉన్న 10 కులాలకు చెందిన ముఖ్యులతో మండల పరిషత్, ఎంపీటీసీ కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయంతో అందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తారని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా కర్రి కాంతారావుకు సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు.

## నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా మారిసెట్టి సూరిబాబు



మార్చి 11 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా మారిసెట్టి సూరిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ మట్టా వీరబాబు గౌడ్, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా మారిసెట్టి సూరిబాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో జిల్లాపరిషత్, జెడ్పిటీసీ, మండల పరిషత్, ఎంపీటీసీ కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మారిసెట్టి సూరిబాబును సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు మారిసెట్టి సూరిబాబు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో విద్యాయజ్ఞం..

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి ఆధ్వర్యంలో 8 పనులు లోకల్‌గానే పూర్తవనున్నట్టు తెలిపారు. కాగా ఇందులో పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. మొదటి దశలో ఏవైనా అత్యవసరంగా బాగు చేయాల్సిన స్కూళ్లు ఉంటే ప్రతిపాదనలు పెట్టాలని శాసనసభ్యులను కోరారు.

**రూ.కోటి విరాళమిస్తే..స్కూల్‌కు దాత పేరు నామకరణం..**

ఈ పథకంలో ప్రభుత్వంతో పాటు దాతలను కూడా భాగస్వామ్యం చేస్తున్నామని ఇప్పటికే ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తను చదివిన స్కూలుకు రూ. 3.5 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఎన్‌ఆర్‌ఐలతో కేటీఆర్ సమావేశం పెట్టారని, వారు భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఎవరైనా దాతలు రూ.2లక్షలు ఖర్చు చేస్తే విద్యా కమిటీలో శాశ్వత సభ్యుడిగా ఉంచుతామన్నారు. స్కూలు గదికి రూ. 10 లక్షలు ఖర్చుచేస్తే వారి పేరు పెడతామని, ప్రాథమిక పాఠశాలకు రూ.25 లక్షలు, ప్రాథమికోన్నత పాఠశాలకు రూ. 50 లక్షలు, ఉన్నత పాఠశాలకు కోటి రూపాయలు ఖర్చు చేస్తే దాతల పేర్లు పెట్టేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

**ఉపాధ్యాయులకు ఇంగ్లీషులో శిక్షణ..**

రాష్ట్రంలో 973 గురుకులాలను ఏర్పాటు చేయడంతో అడ్మిషన్లు కావాలని ఎమ్మెల్యేలకు ఒత్తిళ్లు వస్తున్నాయన్నారు. ఇంగ్లీషు మీడయంలో బోధనతో మంచి ఫలితాలు వస్తాయని కరోనా సమయంలో విద్యా వ్యవస్థ అతలాకుతలమైందన్నారు. కొవిడ్ సమయం నుంచి ఆన్‌లైన్ చదువలు అందరికీ కష్టమవ్వడంతో టీవీల ద్వారా బోధించాలని సీఎం సూచించారన్నారు. దీనివల్ల మారుమూల గ్రామాలకు టీవీల ద్వారా టీశాట్ ద్వారా బోధన చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 3 లక్షల మంది ఈ ఏడాది అదనంగా చేరారు. వారిలో చాలామంది ప్రైవేట్‌లో ఇంగ్లీషు మీడియం చదివేవారు వచ్చారన్నారు. ఇంగ్లీషు మీడియం వచ్చినా పుస్తకాలు ఇంగ్లీషు, తెలుగు రెండు భాషల్లో ముద్రిస్తామన్నారు. ఇంగ్లీషుపై ఉపాధ్యాయులకు ఈ నెల 14వ తేదీ నుంచి శిక్షణ ఇస్తామన్నారు. విద్యాశాఖలో త్వరలోనే 21 వేల పోస్టులు భర్తీ చేస్తామన్నారు. జూనియర్ కాలేజీల కూడా బాగు విషయంపై పరిశీలన చేస్తామని సభ్యుల ప్రశ్నకు సమాధానమిచ్చారు.

## పాక్‌లో పడిన ఇండియన్ క్షిపణి

(మొదటి పేజీ తరువాయి)

భారత క్షిపణి పడిన ప్రాంతం అంత కీలకం కానప్పటికీ దీని వల్ల గోడ కూలిందని పాక్ వాయు సేన తెలిపింది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదని చెప్పింది. కాగా, ఈ క్షిపణి 40,000 అడుగుల ఎత్తులో దూసుకెళ్లిందని, పాక్ భూభాగంలోని పౌర నివాసాలు, పాక్‌తోపాటు భారత్ గగనతలంలోని ప్రయాణ విమానాలకు ముప్పును రేకెత్తించిందని పాకిస్థాన్ ఆరోపించింది. ఈ చర్యను ఖండిస్తున్నట్లు పేర్కొంది. మరోవైపుఈ ఘటనపై భారత్ శుక్రవారం స్పందించింది. సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు విచారం వ్యక్తం చేసింది. ఈ నెల 9న సాధారణ నిర్వహణలో భాగంగా సాంకేతిక లోపం వల్ల ప్రమాదవశాత్తు క్షిపణి ఫైరింగ్ జరిగిందని రక్షణ మంత్రిత్వ శాఖ వివరించింది. భారత ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించడడంతోపాటు ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపింది. క్షిపణి పడిన ప్రాంతంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడం ఊరటనిచ్చిందని పేర్కొంది.

## సాంస్కృతిక కళాకారుల జీతం పెంపు:మంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కళాకారులు కీలకపాత్ర పోషించారని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారులు గ్రామగ్రామాన ప్రజలకు అర్థమయ్యేలా తమ ఆటపాటలతో వివరించాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ తో పాటు దేశానికే వెన్నుముక – తెలంగాణ రైతు పాట సీడీ లను సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కళాకారుల కు అందిస్తున్న వేతనాల ను 30 శాతం పెంచుతున్నట్లు మంత్రి వెల్లడించారు. తమ పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసి రాష్ట్రాన్ని సాధించడం లో ప్రముఖ పాత్ర పోషించిన కళాకారులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్క ళాకారుల కు ఏది అడిగినా కాదనరన్నారు. సారథి కళాకారులు గ్రామాలలో ప్రదర్శనలు ఇచ్చేందుకు వాహనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమస్య ను పరిష్కరించెందుకు జిల్లాకు ఒక వాహనాన్ని సమకూర్చుతున్నామన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులకు సౌకర్యంతో పాటు వారిచ్చే ప్రదర్శనలు ప్రజలకు ఆకట్టుకునే విధంగా మంచి సౌండ్ సిస్టం ఉండేవిధంగా ప్రతి జిల్లాకు సౌండ్ సిస్టం అందజేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే బిజెపి పార్టీ లక్ష్యం

**బిజెపి మహిళా మోర్చా సభ్యురాలు సుహాసిని**



ఆసిఫాబాద్ జిల్లా మాజీ 11 (ప్రజాపాలన, ప్రతినిధి) : అన్ని వర్గాల అభ్యున్నతే బిజెపి పార్టీ లక్ష్యమని అ పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర సభ్యురాలు సుహాసిని సిద్ధం శెట్టి అన్నారు. శుక్రవారం పట్టణములోని తన నివాసంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ కొంతమంది బిజెపి పార్టీ ని ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేసే వాక్యాలు చేస్తున్నారని, ఇది సరైన విధానం కాదని, బిజెపి పార్టీ కేవలం హిందువులు మాత్రమే కాదని, భారత దేశ ప్రజలందరికీ సంబంధించిన పార్టీ అన్నారు. ముస్లిం మైనారిటీ లు కూడా బిజెపి పార్టీకి అనుకూలంగా ఉన్నారని, దేశానికి నిదర్శనమే ఉత్తరప్రదేశ్ లోని ముస్లిం జనాభా అధికంగా ఉన్నా బీజేపీ అభ్యర్థులు ఎదగడమే అన్నారు. భవిష్యత్తులో దేశంలోని అన్ని రాష్ట్రాలలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రవణ్, ఉన్నారు.

## టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కెంగర్ల మల్లయ్య



మంచిర్యాల బ్యూరో, మార్చి11, ప్రజాపాలన :తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోదావరి ఖని కి చెందిన కెంగర్ల మల్లయ్య ను నిరమించారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని నిజామాబాద్ ఎమ్మెల్సీ, టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత కార్యాల యంలో ఆమె నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, మైనారిటీ మరియు సీనియర్ సిటిజన్ సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ , పెద్దపల్లి, మహబూబాబాద్ ఎంపీలు బోర్లకుంట వెంకటేష్ నేత , మాలోత్ కవిత , కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు , కోరుకంటి చందర్ , గండ్ర వెంకటరమణ రెడ్డి , టిజిబికెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు , మిర్యాల రాజిరెడ్డి , బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య , తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వెంటనే మాట నిలబెట్టుకోవాలి



మందమర్రి మార్చి 11 ప్రజాపాలన ప్రతినిది: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుదవారం అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్టు ఉద్యోకులకు రెగ్యులరైజేషన్, నిరుద్యోగులకు నోటిఫికేషన్‌లు అని ప్రకటించి వారిలో ఆశలు మరింత రగిలించారు. తక్షణమే ప్రక్రియ ప్రారంబిస్తామని చెప్పి నేటివరకు ఆ ఊసేలేదని వెంటనే కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఉద్యోగ ప్రకటనలు ఇచ్చి త్వరిత గతిన ఉద్యోగ నియామకాలు చేపట్టాలని మందమర్రి ప్రస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మందమర్రి పట్టణ అద్యక్ష్యులు జక్కుల సమ్మయ్య డిమాండ్ చేసారు. గతంలో కేజిటు పిజి ఉచిత విద్యఅన్నారు, నిరుద్యోగ బృతి అన్నారు, ఉచిత వైద్యం ఇంటికో ఉద్యోగం అన్ని వెంటనే అమలు చేయాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేక పోతే తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అద్యక్ష్యులు సంజయ్ కుమార్ ఆద్వర్యంలో అందోళన నర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బైరాజు శ్రీనివాస్, ఏదులాపురం సురేష్, గోలేటి సురేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## కోచింగ్ సెంటర్లకు పూర్వ వైభవం..!

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో ఉద్యోగార్థులు కోచింగ్ సెంటర్లకు పరుగు తీస్తున్నారు. ఎక్కువగా జనరల్ స్టడీస్‌పై కాన్సన్‌ట్రేట్ చేస్తున్నారు. ఈసారి అభ్యర్థుల సంఖ్య పెరిగిపోతుండటంతో దానికి అనుగుణంగా కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు క్లాస్ రూమ్‌లను సిద్ధం చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో టీచర్లుగా పనిచేస్తూ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న వాళ్లు ఎక్కువ మంది ఉన్నారు. వారి కోసం సాయంత్రం పూట క్లాసులు నిర్వహిస్తున్నారు. అలాగే డిగ్రీ, పీజీ, బీటెక్ పూర్తిచేసిన అభ్యర్థులు కూడా సర్కారీ కొలువు టార్గెట్‌గా ప్రిపేర్ అవుతున్నారు. కేసీఆర్ జరుపుతున్న కొలువుల జాతర నిరుద్యోగుల్లో ఆశలు నింపగా కరోనా ప్రభావంతో కుదేలైన కోచింగ్ సెంటర్లకు మంచిరోజులు తెచ్చింది. ఇక వీలైనంగ త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని, ప్రతి ఏడాదీ ఉద్యోగ భర్తీ క్యాలెండర్ విడుదల చేయాలని యువత కోరుతోంది.

## సీడ్స్ బిజినెస్ పేరుతో ఘరానా మోసం

హైదరాబాద్: సీడ్స్ బిజినెస్ పేరుతో 34 లక్షల రూపాయలను మోసం చేసిన ఘటన నగరంలో జరిగింది. ఫేస్‌బుక్‌లో బాధితుడికి ఓ మహిళ పరిచయం అయింది. అనంతరం సీడ్స్ బిజినెస్‌లో అధిక లాభాలు వస్తాయని బాధితుడిన ఆ మహిళ నమ్మించింది. యూకేలో అధిక ధరకు కొంటామని లేడీ నమ్మించింది. మహిళ పేరుతో 34 లక్షల రూపాయలను నైజీరియన్స్ కాజేశారు. తనకు జరిగిన మోసంపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వైఎస్ఆర్ టిపి ప్రజా ప్రస్థానం పాదయాత్ర

**వైఎస్ఆర్ టిపి జిల్లా మహిళా కన్వీనర్ పి.సుధారాణి**



వికారాబాద్ బ్యూరో 11 మార్చి ప్రజాపాలన : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ప్రజా ప్రస్థానం పాదయాత్రను పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండల పరిధిలోని కొండపాకగూడెం నుండి ప్రారంభించారని వైఎస్ఆర్ టిపి వికారాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ పి.సుధారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పి.సుధారాణి మాట్లాడుతూ వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్రలో పాల్గొనేందుకు జిల్లా వైఎస్ఆర్ టిపి అధ్యక్షుడు తమ్మలి బాలరాజ్ ఆధ్వర్యంలో జిల్లా నుండి సుమారు 90 మంది నాయకులు, కార్యకర్తలు రామదండులా కదిలి వెళ్ళామని పేర్కొన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని గడపగడపకు చేరేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రస్థానం పాదయాత్ర తో ప్రజల్లో మంచి చైతన్యం వస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ టిపి వైపు చూస్తున్నారని వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడానికి పాదయాత్ర ఉపయోగపడుతుందని కొనియాడారు. రాజన్న కూతురుగా షర్మిలకు ప్రజల్లో మంచి స్పందన వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల వైఎస్ఆర్ టిపి రత్నం, మీడియా ఇంచార్జ్ వసంత కుమార్, క్రిస్టియన్ సెల్ విభాగం రాములు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ముగ్గురుకానిస్టేబుళ్లకు ప్రమోషన్



తల్లాడ, మార్చి 11 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లకు ప్రమోషన్ లభించింది. ఈ మేరకు జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ప్రమోషన్ ఉత్తర్వులను విడుదల చేశారు. తల్లాడలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వి. వెంకటేశ్వరరావు, షేక్. జలీల్, వెంకటేశ్వరరావుకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. స్టేషన్లలో ఉత్తమ ప్రదర్శన పొందిన వారికి సిపి జిల్లావ్యాప్తంగా ప్రమోషన్ ఇచ్చారు. వారిలో తల్లాడకు చెందిన వారు ముగ్గురు ఉండటం విశేషం. హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ పొందిన వారిని తల్లాడ ఎస్ఐ పి. సురేష్, స్టేషన్ పోలీస్ అధికారులు అభినందించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేసుకోండి



బోనకల్, మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని గార్లపాడు సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మేఘ శ్రీ హాస్పిటల్ వారిచే గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ దారెల్లి నర్సమ్మ, ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావులు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని సుమారు 85 మందికి హాస్పిటల్ వైద్యులు ఎల్ గంగాధర్ గుప్తా వైద్య సేవలు అందించి సర్పంచ్, ఎంపీటీసీ లతో కలిసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ గ్రామ ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు చేయించడం తో పాటు మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ క్యాంప్ బీపీ, షుగర్, గుండె పేషెంట్ లకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల పేదలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ ఉచిత క్యాంపులు ఉపయోగపడుతున్నారు. మునుముందు మరెన్నో వైద్య శిబిరాలు గ్రామంలో నిర్వహించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాత లక్ష్మీనారాయణ, పాలకవర్గ సభ్యులు తాత శీను, మోదుగు కోటయ్య, టిఆర్ఎస్ నాయకులు గొల్లమండల రాజారావు, సిపిఎం నాయకులు తాత వీరయ్య, కాంగ్రెస్ నాయకులు కేతినేని నరసింహారావు, దారెల్లి సుందర్రావు క్యాంప్ నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, ఆశాలు, అంగన్వాడీలు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల గోడను కూల్చి న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: జునుగురు పవన్ కళ్యాణ్



జన్నారం రూరల్, మార్చి 11, ప్రజాపాలన :కవ్వాల్ గ్రామంలోని పాఠశాల కు సంబంధించిన గోడను కూల్చి న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు జునుగురు పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశాడు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కవ్వాల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మరుగుదొడ్లు, ప్రహరీ గోడను కూల్చి వేయడం జరిగిందని అన్నా రు. ఈ విషయం లో స్థానిక ఎస్సై కి పిర్యాదు పైసినట్లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో టిఎన్ఎమ్ విఎస్ జిల్లా కార్యదర్శి తుడుం రాజేష్ నేత , గ్రామ కమిటీ అధ్యక్షుడు జాడి శ్రీకాంత్, తుడుం సుగునాకర్ , రాజుకుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, ఎంపీడీవో లపై చర్యలు తీసుకోవాలి

**చాకపెల్లి ఎంపీటీసీ (కాంగ్రెస్) ముడి మడుగుల మహేందర్**



బెల్లంపల్లి మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి: రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా నిధులను దుర్వినియోగం చేస్తున్న బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్, ఎంపీడీవో రాజేందర్ ల పై తక్షణవే చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి మండల చాకపెల్లి ఎంపీటీసీ మాడుగుల మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు పలువురు రైతులతో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ, ఎంపీడీవోలు ఇద్దరు రాజ్యాంగానికి విరుద్ధంగా నిధులలను దుర్వినియోగం చేస్తున్నారని, 15వ ఫైనాన్స్ నిధులను కేటాయించడంలో పక్షపాత దోరణి వ్యవహరించడం సిగ్గుగా వుందని అన్నారు, ప్రభుత్వ అధికారి అయిన బెల్లంపల్లి ఎంపీడీవో రాజేందర్, అధికార పార్టీ ఎంపీపీ కి తొత్తులా మారి నిధుల కేటాయింపు విషయంలో పలుమార్లు అడుగగా ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అని, నా వెనుక ఎమ్మెల్యే ఉన్నారని, నన్ను ఎవ్వరు ఏమి చేయ లేరనీ, ఎవరికైనా చెప్పుకో అని దురుసుగా ప్రవర్తించారని ఆయన తెలిపారు. గ్రామపంచాయితీలో ఉపాధి హామీ నిధులతో చేపట్టవలిసిన అభివృద్ధి పనులనుకూడా పక్క గ్రామపంచాయితీలకూ కేటాయించడం వల్ల తమ గ్రామపంచాయితీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఆయన ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. తమకు కేటాయించాల్సిన నిధులను వారం రోజులలోపు కేటాయించకపోతే పెద్దఎత్తున నిరాహార దీక్ష చేస్తానని జరగబోయే పరిణామాలకు వారిద్దరి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మంత్రివర్యులు కేటీఆర్**



మేడిపల్లి, మార్చి 11 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రజల సంక్షేమ, అభివృద్దే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో దాదాపు రూ 734.34 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కేటీఆర్ పాల్గొని స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి బ్రహ్మాండంగా దూసుకుపోతుందని కితాబిచ్చారు. మల్లాపూర్ డివిజన్లో దాదాపు రూ 4 కోట్లతో నిర్మాణమైన వైకుంఠధామంను ప్రారంభించారు. అనంతరం నాచారం హెచ్ఎంటి పెద్ద చెరువు వద్ద సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు రూ 411 కోట్లతో, ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద దాదాపు రూ 311 కోట్ల నుండి రూ 450 కోట్లతో నిర్మాణమవుతున్న ఫ్లైఓవర్స్, ఉప్పల్ రింగ్ రోడ్లో థీమ్ పార్క్ 2.2 కోట్ల వ్యయంతో నిర్మించిన పార్క్ ప్రారంభోత్సవం అదేవిధంగా రామంతాపూర్ పెద్ద చెరువు ఎస్ఎన్డిపి పనులు రూ 10 కోట్ల 32 లక్షలతో జరిగే అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రావు, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, యస్. ఈ. అశోక్ రెడ్డి, ఉప్పల్, కాప్రా డిప్యూటీ కమిషనర్లు అరుణ కుమారి, శంకర్, ఈఈ నాగేందర్, ఏఈ వసంత, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కార్పొరేటర్లు మందుముల రజిత, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బొంతు శ్రీదేవి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి, బిఎస్సార్ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతి సుమంత్ రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సేవలు అభినందనీయం: ఎంపీపీ మోదెం లలిత



మధిర మార్చి పదకొండు ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎంపిపి ముఖ్యఅతిథిగా పాల్గొనికరోనా బాధిత కుటుంబాల పిల్లలకు కు నిత్యావసర సరుకులు అందజేసినచిల్డ్రన్ ఆఫ్ పౌండేషన్స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో స్కోప్అర్టి ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో కోవిడ్ బాధిత కుటుంబ పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీని ఎంపీపీ మొండెం లలిత చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా వలన ఎన్నో కుటుంబాలుకు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని విచారణ వ్యక్తం చేశారు. అటువంటి సందర్భాలలో పిల్లల వారి తల్లిదండ్రులు కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని అన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, వారు ఆత్మ ధైర్యంతో సాగాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా సంస్థ ద్వారా పిల్లలకు నిత్యావసర వస్తువులు ఇవ్వడం ఆనందదాయకమని అన్నారు. ప్రతి ఒక్కరూ అనాథలైన పిల్లలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ జిల్లా సమన్వయకర్త కే శ్రీనివాస్, ఏ.సి.డి పి.ఓ వీరభద్రం, వెంకన్న బాబు, సభ్యులు అనూష, గురుమూర్తి, వెంకటేష్, మధిర మండలం, ఎర్రుపాలెం మండలం బాలలు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం అందజేత



ఇబ్రహీంపట్నం: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) లోయపల్లి గ్రామ కమిటి లోయపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 43 సీలింగ్ భూమిలో అక్రమ కట్టడలను అపలాని, ప్రభుత్వం భూమి కవున ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాల కోసం 60.గజాలు ఇవ్వలి ప్రభుత్వం పాఠశాలకు అట స్థలం లేదు 1ఎకరం భూమి మిగిత స్థలం పేదలకు 60 గజాలు ఇవ్వాలని మంచాల మండల డిప్యూటీ తాహాశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. కాని కొంత మంది రాజకీయ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని వారిపై న ప్రభుత్వం చర్య తీసుకోని ఎడల. మేము సిపియం పార్టీ తరుపున పోరాట%శీ% చేస్తామని ప్రభుత్వం ప్రజలకు 60 గజాలు స్థలం ఈయకపోతే సోమవారం జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లా కి ద్రష్టికి తీసుకోవేల్లుతాం అని కోర్ర శ్రీనివాస్ నాయక్ అన్నారు. మంచాల మండలం మాజీ యంపిపి గిరిజన సంఘం జిల్లా అద్యక్షులు రంగారెడ్డి జిల్లా సిపియం పార్టీ కార్యదర్శి ముఖం వెంకటేశ్, అడేపు వెంకటేశ్ కోర్ర పాండు చేరుకు గణేష్ పాల్గొన్నారు

## రేపు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సమావేశం

**ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ ఆర్ మహేష్ మాదిగ**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 11 (ప్రజాపాలన, ప్రతినిధి) : రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రేపు 13 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1:30 గం కు పట్టణములోని ప్రేమల గార్డెన్లో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంఎస్పి జిల్లా కో ఆర్డినేటర్ రేగుంట మహేష్ మాదిగ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా రేగుంట మహేష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కేసీఆర్ భారత రాజ్యాంగం పాతదైనదని, దేశానికి కొత్త రాజ్యాంగం అవసరం ఉందని, తక్షణమే భారత రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడడం దళిత జాతిని అవమానించడమే నని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంద కృష్ణ మాదిగ, తో పాటు ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరామ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేగుంట సాగర్, నాయకులు జనార్ధన్, రవికుమార్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నిరంతరం నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి:రైతు సంఘం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు



బోనకల్ ,మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి : బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలో లో పత్రికల్లో గురువారం, శుక్రవారం రోజున వచ్చిన మొక్కజొన్న ఎండిపోతున్న కథనానికి మొక్కజొన్న పంటను పరిశీలించేందుకు రైతు సంఘం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్, ఆళ్లపాడు సర్పంచి మర్రి తిరుపతి రావు మొక్కజొన్న పోలాలు ఎండీ పోతున్నాయని వచ్చిన కథనంతో ఈరోజు ఆళ్ళపాడు మొక్కజొన్న పంటలను పరిశీలించి ఎన్ ఎస్ పి ఎస్ ఈ లతో పోను కాల్ మాట్లాడి ఆళ్లపాడు రైతులకు చివరి భూములు అయినందున నిరంతర నీళ్లు రావడం లేదని వెంటనే నీటి సరఫరా చేయాలని సూచించారు. అనంతరం ఫోన్ లో ఎస్ ఈ తో మాట్లాడి మీరు నీళ్లు వచ్చే విధంగా నీటిని సరఫరా చేయాలని ఫోన్ లో హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే నీటి సరఫరా అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వేంట ఎన్ ఎస్ పి డీ ఈ శ్రీనివాసరావు తో మాట్లాడి సక్రమమైన పద్ధతిలో ఇబ్బంది లేకుండా నీటిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ శ్రీనివాస రావు, జే ఈ శ్రీ సరిత, రావినూతల సర్పంచ్ ఉపేందర్, ఆళ్లపాడు రైతులు తోటకూర వెంకటేశ్వరావు, భూషయ్య, పారా నారాయణరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున రావు, సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులమూడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 12, మార్చి 2022

## పరిపూర్ణ పతనంలో కాంగ్రెస్

ప్రతిఎన్నికల పోరాటమూ విజేతల, పరాజితుల గాథే. తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్యానాలు అనివార్యంగా విజేతలకే ప్రాధాన్యమిస్తాయి. అయితే ఈ కాలమ్‌లో నేను ప్రధాన పరాజిత పార్టీపై దృష్టిని కేంద్రీకరిస్తాను. ఉత్తరప్రదేశ్‌లో ఓటర్లు మళ్లీ ఆదిత్యనాథ్, భారతీయ జనతా పార్టీకే అధికారాన్ని కట్టబెట్టారు. పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించింది. భారత జాతీయ కాంగ్రెస్ తిరుగులేని పతనక్రమంలో ఉందన్న వాస్తవాన్ని ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరోసారి ధ్రువీకరించాయి. తొలుత అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ విషయాన్ని చూద్దాం. లోక్‌సభకు 80 మంది ఎంపీలను పంపే రాష్ట్రమది. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన స్వాతంత్ర్యోద్యమానికి యూపీ ఒక ప్రధాన కేంద్రంగా ఉండేది. స్వాతంత్ర్యానంతరం తొలి ముగ్గురు ప్రధానమంత్రులూ ఆ రాష్ట్రం నుంచి ప్రభవించిన వారే. అయితే 1960వ దశకం ఉత్తరార్థంలో యూపీ రాజకీయాలపై కాంగ్రెస్ పట్టు సడలిపోవడం ప్రారంభమయింది. 1980 దశకం ముగిసే నాటికి ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక అప్రధాన రాజకీయ శక్తిగా మిగిలిపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పురా వైభవాన్ని పునరుద్ధరించేందుకు ప్రియాంకా గాంధీ ప్రయత్నించారు. ఢిల్లీ నుంచి లక్నోకు తన నివాసాన్ని మార్చేందుకు గానీ, యూపీ అసెంబ్లీకి పోటీ చేసేందుకుగానీ ఆమె అంగీకరించలేదు. అయితే ఆమె నిత్యం యూపీలో పర్యటించారు. ప్రియాంక పర్యటనలకు మీడియాలో విశేష ప్రచారం లభించింది. నెహ్రూ–గాంధీలను ఆరాధించే మీడియా వర్గాలు ఆమె ప్రతి పర్యటనకు, పత్రికా గోష్ఠికి అమిత ప్రాధాన్యమిచ్చింది. ప్రియాంక నేతృత్వంలో యూపీలో కాంగ్రెస్ ఒక కీలక రాజకీయ శక్తిగా ఆవిర్భవించనున్నదని ఊదరగొట్టాయి. అంతిమంగా కాంగ్రెస్‌కు ప్రియాంక సాధించిన ఓట్లు 2 శాతానికి మించి స్వల్పంగా పెరిగాయి. లభించిన సీట్లు గత అసెంబ్లీ ఎన్నికలలో లభించిన వాటి కంటే కూడా తక్కువే. యూపీలో కాంగ్రెస్ పునరుజ్జీవానికి ప్రియాంక మంచి ప్రయత్నమే చేశారు. అయితే అది ఏమంతగా ఫలించలేదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న పంజాబ్‌లో పార్టీ మళ్లీ అధికారానికి వచ్చే అవకాశాలను రాహుల్ గాంధీ తన నిర్ణయాలతో వమ్ము చేశారు. ఏడాదిలోగా ఎన్నికలు జరగనున్న తరుణంలో ముఖ్యమంత్రిని మార్చివేయడం పార్టీకి ఎలా మేలు చేస్తుంది? అమరీందర్ సింగ్ పట్ల పార్టీ ఎమ్మెల్యేలలో వ్యతిరేకత ఉన్న మాట నిజమే అయినప్పటికీ అమరీందర్‌కు మెరుగైన పాలనానుభవం ఉన్నది. కొత్త సాగు చట్టాలకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన రైతుల ఉద్యమానికి ఆయన పూర్తి మద్దతునిచ్చారు. ఏడాది క్రితం పంజాబ్‌లో కాంగ్రెస్‌కు, ఆమ్‌ఆద్మీ పార్టీకి విజయావకాశాలు చెరి సమానంగా ఉన్నాయి. అయితే ముఖ్యమంత్రి పదవి నుంచి అమరీందర్‌ను తొలగించి ఎవరికీ పెద్దగా తెలియని చరణ్‌జిత్ సింగ్ చన్నీని నియమించడం, ఆ తరువాత ఆయనకు కాకుండా నవజోత్ సింగ్ సిద్ధూకు అమిత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రాహుల్ గాంధీ స్వయంగా కాంగ్రెస్ ఓటమికి బాటలుపరిచారు. గోవా, ఉత్తరాఖండ్‌లో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నది. ఈ రెండు రాష్ట్రాలలోనూ బీజేపీ ప్రభుత్వాలు తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. ఉత్తరాఖండ్‌లో అవినీతి ఆరోపణల కారణంగా ఇద్దరు ముఖ్యమంత్రులను మార్చడం జరిగింది. ఈ రెండు రాష్ట్రాలలోనూ ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల పట్ల ప్రజా వ్యతిరేకతను సద్వినియోగం చేసుకోలేకపోయింది. ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో విఫలమయింది. తత్ఫలితంగానే అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకోలేకపోయింది. మణిపూర్‌లో సైతం బీజేపీయే మళ్లీ విజయం సాధించింది. ఈ ఫలితాలు సూచిస్తున్నదేమిటి? ప్రస్తుత నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ జాతీయ రాజకీయాలలో ప్రధాన శక్తి కావడం కల్ల. ఈ వాస్తవం చాలా మందికి తెలుసు. అది మరొకసారి తిరుగులేని విధంగా రూఢి అయింది. 2019 సార్వత్రిక ఎన్నికలలో అవమానకరమైన పరాజయం అనంతరం కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ రాజీనామా చేశారు. పార్టీ సారథ్యాన్ని ఆయన తల్లి సోనియా గాంధీ చేపట్టారు. ఆమె సారథ్యం తాత్కాలికమే అని చెప్పారు. అయితే రెండున్నరేళ్లు గడిచినప్పటికీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి పార్టీ నాయకత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. మొత్తం మీద నెహ్రూ–గాంధీ కుటుంబ నియంత్రణలోనే కాంగ్రెస్ కొనసాగుతోంది. ఇది కాంగ్రెస్‌కు ఎటువంటి మేలు చేస్తోంది? ఏమీ చేయడం లేదని ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. 2019లో కాంగ్రెస్ తనుతాను పునరావిష్కరించుకునేందుకు కాంగ్రెస్‌కు ఒక అవకాశం లభించింది. అయితే కాంగ్రెస్ దాన్ని జారవిడిచింది. మరి ఇప్పుడేం చేయనున్నది? పార్టీ శ్రేయస్సు కోసం, భారత ప్రజాస్వామ్య భవిష్యత్తు కోసం గాంధీలు పార్టీనాయకత్వం నుంచి నిష్క్రమించడం మాత్రమేకాదు, అసలు రాజకీయాల నుంచే వైదొలగడం ఉత్తమమని నేను విశ్వసిస్తున్నాను. రాష్ట్రాలలోను, జాతీయ రాజకీయాలలోనూ కాంగ్రెస్‌ను ఒక ప్రధానశక్తిగా నిలపగల శక్తి సామర్థ్యాలు తమకు లేవని రాహుల్, ప్రియాంకలు తమకుతామే నిరూపించుకున్నారు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే కాంగ్రెస్ నాయకత్వంలో గాంధీలు ఉండడం వల్లే తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడంలో నరేంద్ర మోదీ విజయవంతమవుతున్నారు. వర్తమాన వ్యవహారాల కంటే గతంపైనే చర్చలు జరిగేలా చేయడం ద్వారా మోదీ తన ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల దృష్టికి వెళ్లకుండా చేయగలుగుతున్నారు. రక్షణ రంగ కొనుగోళ్లలో అవినీతి విషయమై ఆరోపణలకు రాజీవ్ గాంధీ, బోఫోర్స్ కుంభకోణం ప్రస్తావనలతో ఆయన సమాధానమిస్తున్నారు. పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు, రాజకీయ, సామాజిక కార్యకర్తల నిర్బంధాల విషయమై వస్తున్న విమర్శలకు ఇందిరాగాంధీ, అత్యవసర పరిస్థితి గురించిన ప్రస్తావనలతో తిప్పి కొడుతున్నారు. లద్దాఖ్‌లో మన భూ భాగాలను చైనా ఆక్రమించుకుందని ఆరోపిస్తే జవహర్ లాల్ నెహ్రూ, 1962 యుద్ధం గురించిన ప్రస్తావనలతో సమాధానమిస్తున్నారు. తన ఎనిమిదేళ్ల పాలనలో ఎన్నో విజయాలు సాధించానని మోదీ ప్రభుత్వం ఘనంగా చాటుకుంటోంది. వాస్తవమేమిటి? నిశిత, నిష్పాక్షిక పరిశీలకులకు మోదీ ప్రభుత్వ రికార్డు తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. కొవిడ్ విలయానికి పూర్వమే వృద్ధిరేట్లు తగ్గిపోయాయి. నిరుద్యోగం పెచ్చరిల్లిపోయింది. సంకుచిత రాజకీయ ప్రయోజనాలకు హిందువులు ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టింది. ఇరుగు పొరుగు దేశాలలో భారత్ గౌరవం క్షీణించింది. సంస్థలు, వ్యవస్థలను బలహీనపరిచింది. పర్యావరణ విధ్వంసం పెరిగిపోయింది. మరింత స్పష్టంగా చెప్పాలంటే మోదీ ప్రభుత్వ నిర్వాకాలతో భారత్‌కు ఆర్థికంగా, సామాజికంగా, సంస్థాగతంగా, అంతర్జాతీయంగా, పర్యావరణ పరంగా, నైతికంగా తీవ్ర నష్టాలు వాటిల్లాయి. ఇన్ని వైఫల్యాలతో కూడా నరేంద్ర మోదీ ప్రభుత్వం 2024 సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ విజయం సాధించగల పరిస్థితిలో ఉంది. ప్రధాన 'జాతీయ' ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నెహ్రూ గాంధీల నాయకత్వంలో ఉండడమే అందుకు ప్రధాన కారణమని చెప్పక తప్పదు.

# న్యాయ కోవిదుని పక్షపాతం!

న్యాయశాస్త్ర నిపుణులు మాడభూషి శ్రీధర్ తెలుగురాష్ట్రాల మధ్య సాగునీటి వివాదాల్లో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దుర్విధానాలను తూర్పారపడుతూ మార్చి 4న 'తెలుగు ఆనకట్టల దురాక్రమణ చెల్లదు' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వ్యాసం రాశారు. అందులో ఆయన తెలంగాణ ప్రయోజనాలను మాత్రమే పరిరక్షించే లక్ష్యంతో, తన వాదనకు బలం అవసరమైనప్పుడు మాత్రమే ఆంధ్రప్రదేశ్‌ను కలుపుకొని, తెలుగు రాష్ట్రాల సాగునీటి ప్రాజెక్టుల వివాదంలో కేంద్రప్రభుత్వాన్ని ముద్దాయిగా నిలబెట్టారు. చట్టబద్ధత కలిగి, అమలులో ఉన్న ట్రిబ్యునల్ తీర్పును తుంగలో తొక్కి కృష్ణలో ఫిఫ్టీ ఫిఫ్టీ వాటా కావాలంటున్న తెలంగాణను ఒక్కమాట కూడా తప్పు పట్టలేదు. పైగా తాను కూడా అదే వాదనను పరీవాహక ప్రాంత సిద్ధాంతంతో ముడిపెట్టి చాకచక్యంగా రోప్ డ్యాన్స్ చేశారు. 'తెలంగాణలో 70శాతం కృష్ణ జలాలు ప్రవహిస్తుంటే 50శాతం వాటా కూడా ఇవ్వరా' అని మాడభూషి ప్రశ్న వేశారు. 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత–అంతర్ రాష్ట్ర నదీ జలాలను కేంద్ర ప్రభుత్వం గాని నదీ బోర్డులు గాని తుదకు సుప్రీంకోర్టు కూడా పంపిణీ చేసే అవకాశం లేదని మాడభూషి శ్రీధర్‌కు తెలియదని భావించలేం. ప్రస్తుతం అమలులో ఉన్న బచావత్ ట్రిబ్యునల్ ఉనికిని కూడా ఆయన గుర్తించని ఫలితంగా దాని కేటాయింపులను పరిగణించలేదు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులతో నిమిత్తం లేకుండా ఫిఫ్టీ ఫిఫ్టీ పద్ధతిలో నీటిని పంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న వాదనను శ్రీధర్ కూడా తెర మీదకు తెచ్చారు. 'ఇది రాజ్యాంగ అధికరణలు 21, 14 ప్రకారం సమానత్వానికి సంబంధించిన అంశం. ఈ రెండు నదులు ప్రవహిస్తున్న అన్ని రాష్ట్రాల మధ్య వాటాలను పునఃకేటాయించాలి' అని చెబుతూ, అంతకే పరిమితం కాకుండా 'కనీసం ఆంధ్ర తెలంగాణ మధ్య నదీ జలాల వాటాలు నిర్ణయించరు. ప్రాజెక్టులను అనుమతించరు. ట్రిబ్యునల్ వేయరు. నీటి కేటాయింపులు చేయరు. ప్రాజెక్టులను కట్టనీయరు...' అని చాలా అంశాలు ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాల




మధ్య నడుస్తున్న సాగునీటి ప్రాజెక్టుల వివాదం వేరు, రాష్ట్రాలకు చెందిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తలదూర్చడం వేరు అనే అంశాన్ని శ్రీధర్ కావాలనే మరుగుపర్చి, రెండింటిని కలగాపులగం చేసి, అన్నింటికీ కేంద్రాన్నే ముద్దాయిని చేసి చట్టబద్ధతగల ట్రిబ్యునల్ తీర్పును తుంగలో తొక్కుతున్న తెలంగాణకు చాకచక్యంగా ఛత్రం పట్టారు. బచావత్ ట్రిబ్యునల్ 1960లో బేసిన్‌లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాతిపదికగా తీసుకొని కృష్ణ బేసిన్‌లోని మూడు రాష్ట్రాల మధ్య నీటిని పంపిణీ చేసింది. ఈ సందర్భంగా, కారణాలు ఏవైనా సరే, తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగి ఉంటే, అది బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులు జరిగినప్పుడు తప్ప 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు కాదని గుర్తించాలి, అదే మాట చెప్పాలి. లేదంటే తెలంగాణ వాదనను భుజానికెత్తుకోవడమే! ఆయన మాటవరసకు మొత్తం కృష్ణ బేసిన్ ప్రస్తావన తెచ్చారు, తర్వాత రెండు రాష్ట్రాల మధ్య అనే వాదన తెచ్చి తన అంతరంగాన్ని బయటపెట్టుకొన్నారు. అంతేకాదు, సెంటిమెంటును ప్రయోగిస్తూ హైదరాబాదుకు తాగునీటికి దేబిరించవలసి ఉంటుందన్నారు. తరతరాలుగా రాయలసీమ వాసులు గుక్కెడు నీటి కోసం పడుతున్న తపన ఆయనకు గుర్తుకురాకపోవడం యాదృచ్ఛికమేమీ కాదు. తెలంగాణ ప్రభుత్వం రాజకీయంగా కొత్త ట్రిబ్యునల్ వేయమని కోరవచ్చు కానీ, న్యాయబద్ధంగా లేదా సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా అంటూ కొత్త ట్రిబ్యునల్ నియామకం గురించి శ్రీధర్ ప్రస్తావించడమే ఆశ్చర్యం. ఎందుకంటే బచావత్ ట్రిబ్యునల్‌కు కొనసాగింపుగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ నియామకం జరిగి, అవార్డు ప్రకటించబడి, సుప్రీంకోర్టు స్టే వల్ల త్రిశంకు స్వర్గంలో ఉంది. దాన్ని బయటపడవేసేందుకు కర్ణాటక మహారాష్ట్రలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన నాటికి రెండు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టులవారీగా పంపిణీ కాని నీరు ఉంటే పంపిణీ చేయాలని (బచావత్ ట్రిబ్యునల్ ఈ పాటికే పంపిణీ చేసింది), నీటి ఎద్దడి రోజుల్లో ప్రొటొకోల్ నిర్ణయించే బాధ్యతను బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ జరుపుతోంది. ఇంతకన్నా కొత్త ట్రిబ్యునల్ వచ్చి సాధించేదేమిటి? ఆంధ్రప్రదేశ్‌లో వినియోగంలో ఉన్న నీటికి ఎసరు పెట్టడమే. అప్పట్లో బచావత్ ట్రిబ్యునల్ ఇది ఊహించి కాబోలు తాము కేటాయించి వినియోగంలో ఉన్న నీటికి రక్షణ కల్పించింది. మూడు రాష్ట్రాల మధ్య జరిగిన నీటి కేటాయింపులు పక్కనబెట్టి కేవలం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తిరిగి పంపిణీకి మరొక ట్రిబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం డిమాండు చేయడం అర్థం చేసుకోగలం గాని, ఒక న్యాయశాస్త్ర నిపుణుడిగా మరొక ట్రిబ్యునల్ ఎందుకు వేయరు అని శ్రీధర్ నిలదీయడమంటే తెలంగాణ పక్షాన వాదించడమే. తెలంగాణ వాదనతో ఆర్టికల్ రాసే స్వేచ్ఛ ఆయనకు ఉన్నదని అనుకున్నా, ఈ మొత్తం ఎపిసోడులో కేంద్ర ప్రభుత్వాన్ని మాత్రమే బోనులో పెట్టి తెలంగాణ అసంబద్ధ వాదనలను ప్రస్తావించకపోవడంతో అన్ని రాష్ట్రాల తరఫున కేంద్రాన్ని దుయ్యబట్టే అర్హత ఆయన కోల్పోయారు. నేడు తెలుగు రాష్ట్రాల జుట్టు కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్నదంటే దానికి కేంద్రం దూకుడుతో పాటు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం స్వయం కృతాపరాధం కారణమని శ్రీధర్ ఎందుకు గుర్తించలేదు? ఆయకట్టుకు నీటి అవసరం లేకున్నా, బోర్డుతో పాటు ఆంధ్రప్రదేశ్ ఎంత మొత్తుకున్నా తెలంగాణ విద్యుదుత్పత్తి సాగించడం, విలువైన నీటిని సముద్రం పాలు చేయడం శ్రీధర్ సమర్థించుతారా? తెలంగాణ దుడుకుతనం సుప్రీంకోర్టు వరకు వెళ్లడం, తుదకు కేంద్రం జోక్యం చేసుకోవడం గురించి ఆయన తెలియదా? మాడభూషి శ్రీధర్ తెలంగాణకు చెందిన ప్రాజెక్టుల పేర్లు చెప్పలేదు గాని అనుమతులు లేవని రూ. 35వేల కోట్లు వ్యయం చేసిన ప్రాజెక్టులను కేంద్రం నిలిపివేసిందని ఆరోపించారు. అంతర్ రాష్ట్ర నదులపై ఎవరికి వారు తమ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర జలసంఘం అనుమతులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించుతున్నందున కేంద్రం కూడా ఇదే అవకాశంగా మరికొంత హద్దులు మీరి రాష్ట్రాలపై అధికారాన్ని చెలాయిస్తున్నందున శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని మాత్రమే నిందించి ప్రయోజనం లేదు. పరస్పరం ఫిర్యాదులతో కేంద్రానికి అవకాశం ఇచ్చిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధానంగా గిల్లికజ్జాలు పెంచి పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రికి ముందుగా సలహా ఇవ్వండి.

# గెలుపు ఏకపక్షమే!

సార్వత్రిక ఎన్నికలకు ముందు 'మినీ వార్'గా అందరూ అభివర్ణించిన అయిదు ఉత్తరాది రాష్ట్రాల ఎన్నికలలో 'వార్ వన్ సైడ్' అయింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న 4 రాష్ట్రాల్లోనూ మరోసారి పీఠం దక్కించుకొని, బీజేపీ 'బుల్‌డోజర్'లా సాగింది. 5 రాష్ట్రాల్లో మూడింటిని ఒంటి చేతితో గెలుచుకున్న బీజేపీ, హంగ్ వచ్చిన గోవాలో సైతం మెజారిటీకి తగ్గిన ఒక్క సీటుకూ స్వతంత్రుల మద్దతు తీసుకొని, మరోసారి పీఠమెక్కడానికి సిద్ధమవుతోంది. మిగిలిన అయిదో రాష్ట్రం పంజాబ్ ఫలితం సైతం ఊహాతీతంగా ఏమీ లేదు. అక్కడ బలం లేని బీజేపీని పక్కకు నెట్టి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తన చీపురుతో కాంగ్రెస్‌ను ఊడ్చేసింది. సీఎం సీటు కోసం సొంత పార్టీలోనే అంతర్గత పోరాటాలకు పరిమితమైన పంజాబ్ కాంగ్రెస్ చతికిలపడింది. వెరసి, జాతీయ స్థాయిలో బీజేపీకి విశ్వసనీయమైన లౌకికవాద, ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ సృష్టిలో ప్రతిపక్షాలు విఫలమయ్యాయి. నిజానికి, యూపీలో 322 సీట్ల స్థాయి నుంచి బీజేపీ కొన్ని పదుల సీట్లను కోల్పోయినా, ఓటింగ్ శాతాన్ని పెంచుకుంది. అఖిలేశ్ యాదవ్ సారథ్యంలోని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) మునుపటి కన్నా 70 సీట్లకు పైగా గెల్చుకున్నా, అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది. సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం ఈసారి కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగడ్డగా మారిపోవడం గమనార్హం. ఈ పోట్లగిత్తల మధ్య బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), కాంగ్రెస్ నలిగిపోయాయి. ప్రియాంక పగ్గాలు తీసుకొని ప్రచారం చేసినా, యూపీలో 3 శాతం కన్నా తక్కువ ఓట్లకే కాంగ్రెస్ పరిమితమైతే, ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ అవసానావశిష్టంగా మారిపోవడం మరో విషాదం. బడుగు వర్గాలకు 'రేషన్' గూండా గిరీకి దూరంగా శాంతిభద్రతల 'శాసన్' యూపీలో బీజేపీకి కలిసొచ్చాయి. ఇంటింటా శౌచాల యాలు, చీకటి పడ్డా బయటకు రాగల ధైర్యమిచ్చే 'సురక్ష' లాంటివి మహిళలను భారీగా బీజేపీ వైపు నిలిపాయి. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారీ పీఠమెక్కించాయి. ఎన్నికలలో గెలుపోటములు ఎక్కువగా భావనాత్మక అంశాల మీదే తప్ప, అసలు వాస్తవాల మీద ఆధారపడవంటారు. కోవిడ్ నిర్వహణలో వైఫల్యం, ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటి వేవీ బీజేపీ గెలుపును ఆపలేకపోయాయి. ప్రతి సందర్భంలో 'వందేమాతరం, భారత్ మాతాకీ జై' నినాదాలతో జాతీయతావాదానికి పేటెంట్ హక్కు తమదేనన్న భావన కలిగించడం బీజేపీ వ్యూహచతురత. భావోద్వేగాలను ప్రేరేపించే ఈ ప్రయత్నం తాజా ఎన్నికల్లోనూ ఫలించింది. పార్టీ అధికారంలో ఉన్న యూపీలో లఖిమ్‌పూర్ ఖేరీ, హాథ్రస్ లాంటి ఘటనలు, ఉత్తరాఖండ్‌లో సీఎంల మార్పులు, గోవాలో అంతర్గత బలహీనతల లాంటి ప్రతికూలతలున్నా %--% ఓటర్ల తీర్పు మాత్రం బీజేపీకే అనుకూలించింది. పోటాపోటీ ఉంటుందన్న ఉత్తరాఖండ్‌లో తుది తీర్పు కాంగ్రెస్‌కు షాక్. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను ఈ ఎన్నికలు కలిగించాయి. విశ్లేషకుల మాటల్లో చెప్పాలంటే, బూత్ స్థాయి వరకు పాతుకుపోయిన బలమైన యంత్రాంగం, ఏడేళ్ళ పైచిలుకు పాలనానుభవం, తీరని విస్తరణ దాహం బీజేపీకి ఇప్పుడు పెట్టని కోటలు. విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో మరే పార్టీ దానికి సాటి లేవు, పోటీ కావు. జాతీయ పార్టీ కాంగ్రెస్ దేశంలో ఇప్పుడు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో మాత్రమే అధికారానికి పరిమితమైంది. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు రాష్ట్రాలను కూడా తమ ఖాతాలో వేసుకుంటామని బీజేపీ తొడగొడుతోంది. పంజాబ్ ఓటమి కాంగ్రెస్ స్వయంకృతాప రాధమే. సీఎం పీఠం కోసం సిద్ధూ లాంటి సొంత పార్టీ నేతల ఆత్రం, అమరీందర్ తొలగింపు సహా అనేక అంశాల్లో అధిష్ఠానం తప్పులు పార్టీకి మరణశాసనం రాశాయి. పంజాబ్‌లో 'ఆప్' చరిత్రాత్మక మెజారిటీ సాధించిన వైనం చెప్పుకోదగ్గది. తీవ్రవాది అంటూ నిందించినా, అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి, సంక్షేమాల కార్డుతో కేజ్రీవాల్ పంజాబ్ కోటపై జెండా పాతారు. కాంగ్రెస్, బీజేపీ తర్వాత దేశంలో ఒకటికి రెండుచోట్ల అధికారంలో ఉన్న పార్టీ అనే ఘనతను 'ఆప్'కు కట్టబెట్టారు. అయితే, ఈ అసెంబ్లీ ఎన్నికల గెలుపు 2024 సార్వత్రిక ఎన్నికలకు బీజేపీ విజయాన్ని సుస్థిరం చేస్తుందా అన్నది ప్రశ్న. తాజా విజయోత్సాహంలో మోదీ అవునంటున్నా, అప్పుడే ఏమీ చెప్పలేం. మోదీ పాపులారిటీని, దేశవ్యాప్తంగా మానసిక సానుకూలతను కచ్చితంగా పెంచాయి. ఈ ఫలితా లతో ఆగస్టులో రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాలపై ఆధారపడాల్సిన అవసరం బీజేపీకి తగ్గిపోనుంది. ఈ ఏడాదే వచ్చే కశ్మీర్, గుజరాత్ ఎన్నికల్లోనూ ఈ హవా కొనసాగితే ఆశ్చర్యం లేదు. ప్రతిపక్షాల సంగతికొస్తే, జాతీయ వేదికపై ఇక బీజేపీకి ప్రధాన ప్రత్యర్థి స్థానాన్ని కాంగ్రెస్ కోల్పోతుంటే, ఆ లోటు భర్తీకి ఆప్, తృణమూల్ సహా అనేకం పోటీ పడుతున్నట్టు కనిపిస్తోంది. ఒక రకంగా ఇది కాంగ్రెస్‌కు ఆఖరి మేలుకొలుపు. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు కష్టమే. ఒక్క కాంగ్రెస్‌కే కాదు... ఇతర ప్రతిపక్షాలకూ ఈ ఎన్నికల ఫలితాలు పాఠం నేర్పాయి. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా కలసి పోరాడితే తప్ప, మోదీనీ, బీజేపీనీ 2024లోనైనా సరే ఎదుర్కోవడం అంత సులభం కాదని స్పష్టం చేశాయి. కానీ, పీఠం మీద పైచేయి కోసం కాంగ్రెస్, కాంగ్రెసేతర కూటములుగా చీలి కలహించుకుంటున్న ప్రతిపక్షాలకు ఈ వాస్తవం తలకెక్కుతోందా?

## కారంపూడి ఉప విద్యుత్ కేంద్రంలో విద్యుత్ అంతరాయం



కారంపూడి...మార్చ్11..ప్రజాపాలన...ప్రతినిధి... మండలం లోని స్థానిక ఉప విద్యుత్ కేంద్రంలో రెండో శనివారం పురస్కరించుకొని మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుంది. రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ %వీ%. సైదా రావు తెలిపారు. అలాగే రైతులకి అందించాల్సిన త్రీ ఫ్లేస్ విద్యుత్తు రేపు తెల్లవారుజామున 4 గంటల నుంచి 10 గంటల వరకు అలాగే మిగతా కరెంట్ రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది. అంటూ తెలిపారు. ఈ సమయంలో 33/11 కెవి కారంపూడి విద్యుత్ ఉపకేంద్రం లో మరమ్మత్తులు మరియు గ్రామ ప్రాంతాలలో మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి గాను మండలంలోని కరెంట్ వినియోగదారులు మా విద్యుత్ శాఖ సహకరించాల్సిందిగా సైదారావు కోరారు.

## యాజమాన్య అణచివేత చర్యలు మమ్మలని అవేదనకి గురిచేస్తున్నాయి




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి 11: ఎన్ టి ఆర్ వెటర్నరీ కాలేజ్ విద్యార్థులు తమ నిరవధిక దీక్షలను విరమించాలని విద్యార్థులు పై యాజమాన్యం తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తుంది, మరియు విద్యార్థుల తల్లిదండ్రులుకు ఫోన్స్ చేసి భయ బ్రంతులకు గురి చేస్తున్నారు .. మరియు 14-03-2022 తేదీ లోపు నిరవదిక దీక్షను ఆపకపోతే మీ హాస్టల్స్ మూసి వేస్తాం అని అంటున్నారు ఐనా మీరు వుంటే విద్యుత్ సరఫరా నిలుపు వేస్తాం అని చెబుతున్నారు విద్యార్థుల పై ఒత్తిడి తీసుకొస్తుంది అని, తమ న్యాయబద్ధమైన డిమాండ్స్ నెరవేర్చడంలో యూనివర్శిటీ నైతిక బాధ్యత వహించకపోగా ఇలాంటి అణచివేత చర్యలకు పాల్పడటం మమ్మలని తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది అని తెలియజేసారు, దీనికి నిరసనగా కాలేజ్ భవన్ పైకీ ఎక్కి నిరసనను తెలియజేశారు ఐతే మేము వెనక అడుగు వేయమని మా డిమాండ్ల అయినా ఆర్.ఎల్.యు ఉన్నతీకరణ, మరియు వెటర్నరీ డయాగ్నొస్టిక్ లేబరేటరీలో డాక్టర్ నియామకం కోసం అర్ధిగా శాఖ ఆమోదం మరియు పశు సంచార వైద్యశాలలు శాశ్వత ప్రాతిపదికన వెటర్నరీ డాక్టర్ నియామకం మొదలగునవి ప్రభుత్వం దృష్టికి చేరే వరకు పోరాటం కొనసాగిస్తాం అని చెప్పటం జరిగింది.

## జి.ఎస్.ఎల్ దంత కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల దుస్తుల వితరణ



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: జి.ఎస్.ఎల్ దంతకళాశాల ఎన్ఎన్ఎన్ యూనిట్ వలంటీర్లు దుస్తుల వితరణ కార్యక్రమం చేపట్టారు. సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక పుష్కరఘాట్ వద్ద దుస్తుల వితరణ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణంరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.పాత దుస్తులను దానం చేయండి, అవసరార్థులలో ఆనందం నింపాలని నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 300 మందికి దుస్తులను పంపిణీ చేశారు. ఉన్నత విద్యను అభ్యసించటంతో పాటు సామాజిక స్పృహను యువతలో పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు అన్నివిధాల ప్రోత్సహిస్తున్న జి.ఎస్.ఎల్.కళాశాల యాజమాన్యాన్ని, జిఎస్ఎల్ దంతకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్ ను సిడబ్ల్యూసి చైర్ పర్సన్ పేరిచర్ల సూర్యప్రభావతి ప్రశంసించారు.

## చర్చి నిర్మాణ పనులు పరిశీలన



పొన్నూరు మార్చ్11( ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్ర ప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం లోని శలపాడు గ్రామంలో క్రీస్తు గలలియ చర్చి నిర్మాణం జరుగుతుంది. నిర్మాణ పనులను శుక్రవారం డైరెక్టర్ మనోరంజని పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ మనోరంజని మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆయా గ్రామాల్లో చర్చిలు నిర్మించుకో లేని సేవకులకు వాటి నిర్మాణాలు, మరమ్మతులు మౌలిక సదుపాయాల కోసం కార్పొరేషన్ ఆర్థిక సహాయం అందిస్తుందని ఆమె అన్నారు.చర్చిలు నిర్మించుకో దలచిన కాపరులు కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.గలలియ చర్చి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులతో పాటు సేవకులకు సూచించారు. ఆమె వెంట స్థానిక సంఘ కాపరి శ్యామ్ సన్, క్రిస్టియన్ నాయకులు మల్లెల రాజు ,బెల్లంకొండ డానియల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు వైయస్సార్ సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పిట్టలవాని పాలెం(ప్రజాపాలన): వైఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు పిట్టలవానిపాలెం మూడు బొమ్మల సెంటర్ వద్ద వైఎస్సార్సీపీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అధ్యక్షులు, వైసీపీ మండల కన్వీనర్ షేక్ బాజీ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలోని నాయకులు ముందుగా తమ గ్రామంలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి సెంటర్ వద్దకు రావాలని కోరారు. సెంటర్లోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించి కేక్ కట్ చేస్తామని తెలిపారు.మండల వైసీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు అభిమానులు తప్పక పాల్గొనాలని షేక్ బాజీ కోరారు.

## బ్లేడ్... సారా... మహిళలను వేధించే బ్యాచ్లకు బిగ్ బాస్ ఎంపీ భరత్ రామ్

### మీడియా సమావేశంలో టీడీపీ నేతలు ఆరోపణ



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: బ్లేడ్ బ్యాచ్లకు, సారా బ్యాచ్లకు, మహిళలను వేధించే బ్యాచ్లకు ఎం.పీ మార్గాని భరత్ రామ్ బిగ్ బాస్ గా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి మణేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, తెలుగు మహిళ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల ఆరోపించారు. స్థానిక ది రాజమండ్రి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ నాయకుడు ఆదిరెడ్డి వాసు నగరంలో జరుగుతున్న పనుల వల్ల ప్రజా ధనం దుర్వినియోగం అవుతోందని దానికి సమాధానం చెప్పాలని అడిగితే దానికి సంబంధం లేకుండా వైఎస్సార్సీపీ నాయకులు పాలిక శ్రీను, బర్రె కొండబాబు తదితరులు వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరికాదన్నారు. ఎంత సేపు అరిగిపోయిన రికార్డులా ఒకే స్టోరీ చెబుతున్నారని పేర్కొన్నారు. ఆదిరెడ్డి వాసు దగ్గర బ్లేడ్ బ్యాచ్ ఉందని అనడం రాజకీయ అవగాహన లోపమన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే బ్లేడ్ బ్యాచ్క డాన్ నవ్వంటే నువ్వని ఒకరికి ఒకరు పదవులు ఇచ్చి పుచ్చుకుంటున్నారని, ఇదే విషయంపై గతంలో వచ్చిన వీడియోలు చూసుకుంటే సరిపోతుందని సూచించారు. వాసు దగ్గర బ్లేడ్ బ్యాచ్లు, గంజాయి బ్యాచ్ ఉన్నాయంటున్నారే అధికారంలో ఉన్నది వారేనని, పోలీసులను అప్రమత్తం చేసి వారి తోలు తీయించే కార్యక్రమం చేపట్టాలి కానీ గాజులు తొడుక్కునే మాటలు మానుకోవాలని సూచించారు. పాలిక శ్రీను రాజకీయ వ్యభిచారని, అతని అర్హతకు మించి శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని తెలుగుదేశం పార్టీ ఇచ్చిందన్నారు. మీడియా సమావేశంలో టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యదర్శి మహబూబ్ ఖాన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ జానీ, మాజీ కార్పొరేటర్లు కడలి రామకృష్ణ, తంగెళ్ళ బాబీ, కప్పల వెలుగు కుమారి, టీడీపీ నాయకులు పితాని కుటుంబ రావు, మిస్కా జోగినాయుడు, పులి శ్రీనివాస్ రెడ్డి, మొల్లి చిన్ని యాదవ్, బషీర్, మజ్జి రామకృష్ణ, ధర్మరాజు యాదవ్, కేదారిశెట్టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రి మహిళా డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చే మున్సిపల్ కాలనీ గ్రౌండ్ శుభ్రం



రాజమహేంద్రవరం సిటీ : ప్రజాపాలన ప్రతినిధి: రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. మొదటి యూనిట్ మరియు రెండవ యూనిట్ లచే నిర్వహించబడుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం రెండవ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం స్థానిక రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీ మూడు ఎకరాల గ్రౌండ్ ను శుభ్రపరచడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ బీ.సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను హాజరయ్యి గ్రౌండ్ ని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు లతోపాటు శుభ్రం చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, మనం మన ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న చెత్తాచెదారాన్ని స్వచ్ఛభారత్ లో భాగంగా ఒక గంట పాటు వారానికి ఒకసారైనా శ్రమదానం చేసి శుభ్రం చేయాలని కోరారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ వారు డిగ్రీ కళాశాలల లో ఉన్న ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల సహాయంతో సమాజంలో ఈ విధమైన ప్రత్యేక శిబిరాలను పెట్టి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సేవాభావం కలిగి ఉండేటట్లు చేయడం అభినందనీయమని అన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి.కె. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి, క్లీన్ మరియు గ్రీన్ గురించి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు విపులంగా వివరిస్తూ తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థులు మునిసిపల్ గ్రౌండ్ ని శుభ్రపరచడం అభినందనీయమని చెబుతూ, ఈ విధమైన సేవా కార్యక్రమాలు విద్యార్థులు చేస్తే వారు రాబోయే కాలంలో ఉద్యోగంలో, వృత్తులలో చేరినా సమాజం పట్ల సేవా భావంతో పని చేస్తారని అన్నారు.ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మానవజాతి మంచి మనుగడతో ఉంటుందని తెలియజేస్తూ, పరిసరాల పరి శుభ్రత పై ప్రజల్లో చైతన్యం నెలకొల్పాలని కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను,విద్యార్థులను ఈ సందర్భంగా కోరినారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ పినిశెట్టి సుబ్బరాజు, మరియు సభ్యులు, కళాశాల అధ్యాపకులు సుజాత, సావిత్రి, కుసుమ కుమారి, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ సూపర్వైజర్ రామలింగారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ కె.ఎల్.ఎస్ ప్రసాద్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఒకటవ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రవీణ, రెండవ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.కె. ఎస్. ప్రసాద్ మరియు వీరస్వామి, వెంకట్, లోవరాజు, సురేష్, లక్ష్మి మరియు 200 మంది కళాశాల కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాజమండ్రి నేషనల్ హైవే రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోండి: ఎంపీ భరత్ రామ్



రాజమహేంద్రవరం సిటీ : ప్రజా పాలన ప్రతినిధి: రాజమండ్రి లాలాచెరువు జంక్షన్ నుండి మోరంపూడి జంక్షన్ వరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులతో డ్రైవ్ నిర్వహించిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పి లతా మాధురి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేంద్ర, రీజినల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ రంగనాయకులు, ట్రాఫిక్ డి యస్ పి, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, లా మరియు ఆర్డర్ పోలీస్ అధికారులు, రహదారుల శాఖ ఈఈ మధుసూదనరావు మరియు నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు. లాలాచెరువు జంక్షన్ వద్ద వున్న హైవే పరిస్థితులు, ట్రాఫిక్ నియంత్రించే విషయంలో, సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎంపీ భరత్. అక్కడ నుండి బయలుదేరి మోరంపూడి జంక్షన్ వద్దకు చేరుకొని అక్కడ పరిస్థితులు సమీక్షించారు. సెంట్రల్ లైటింగ్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, నగరంలో వచ్చిన తరువాత మితిమీరిన వేగం నియంత్రించే సైన్ బోర్డ్స్ ఏర్పాటు తొందరలో ఏర్పాటు చెయ్యాలని ఎంపీ భరత్ కోరారు.అలాగే మోరంపూడి జంక్షన్ వద్ద ఇటీవల మరణించిన వారి వీడియో ఫుటేజ్ చూసానని, తొందరలో మనం ట్రాఫిక్ నిభందనలు పాటించకుండా త్వరగా ఇంటికి వెళ్లాలని లేదా ఆఫీస్ కి వెళ్లాలని తొందరలో చేసే తప్పు వల్ల ప్రాణాలు పోవడం కుటుంబం చెల్లచెదురు కావడం చూస్తున్నాము. కావున నగర ప్రజలు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణం చెయ్యాలని, నిబంధనలు పాటించండి ఇంటికి క్షేమముగా చేరండి అని ఎంపీ భరత్ కోరారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ఠ చర్యలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు తెలిపారు. వాంబేకాలనీ ఇ ,ఎఫ్ ,జి బ్లాక్స్ నందు ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం పవర్ బోర్లు మరియు మంచినీటి సరఫరా పైప్ లైన్ పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డితో కలిసి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తాగునీటి కోసం ఎక్కడా ప్రజలు వేచి ఉండే పరిస్థితి ఉండకూడదని.. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా పర్యటన సమయంలో ఈ ప్రాంతంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారానికై రూ. 26.36 లక్షల వ్యయంతో మంచినీటి పైపు లైన్ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నట్లు వివరించారు.లినగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ..లి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విజయవాడ నగరం అభివృద్ధిలో కొంత పుంతలు తొక్కుతోందని అన్నారు. రాబోవు రోజుల్లో నగరాన్ని మరింత ప్రగతి మార్గాన పయనించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. లిడిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ..లి ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారి చొరవతో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజా సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం లభిస్తోందన్నారు. చేసేది లేక ప్రతిపక్ష పార్టీ నేతలు దొంగ దీక్షలు, కొంగ జపాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు అలంపూర్ విజయలక్ష్మి, ఉమ్మడి రమాదేవి, స్థానిక కార్పొరేటర్ కంచి దుర్గ, ఈఈ శ్రీనివాస్, ఏఈ అరుణ్ కుమార్, నాయకులు అలంపూర్ విజయ్, భోగాది మురళి, బత్తుల దుర్గారావు, మురారి నాని, రేపాల కిరణ్, కొప్పుశెట్టి దుర్గారావు, పార్టీ శ్రేణులు, వీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి సంబరాలు...



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో బిజెపి కి పట్టం కట్టిన ఓటర్లు దీనికి ఆనందం వ్యక్తం చేస్తూ రాజమండ్రి రూరల్ మండలం బిజెపి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. స్థానిక మొరంపూడి సెంటర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రజలకు మిఠాయిలు పంచి టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు రూరల్ మండల అధ్యక్షులు యానాపు ఏసు మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి నిజాయితీకి పట్టం కట్టిన ఓటర్ల విజయమని రాబోయే రోజుల్లో దేశమంతా కాశాయమయం కానుందని ఆంధ్ర రాష్ట్రంలో అవినీతి రహిత పాలనకు అభివృద్ధి ధ్యేయ సాధనకు రాష్ట్రంలో రైతులు,మేధావులు,విద్యావేత్తలు, బడుగు బలహీన వర్గాలు బిజెపి తో కలసి రావాలని పిలుపునిచ్చారు.దేశంలో అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్లో మరొక సారి యోగి కి అధికారం ఇవ్వడం ద్వారా దేశీయుల చిరకాల ఆకాంక్ష అయోధ్య రాముని కట్టడం సాకారం కానుందని దౌర్జన్య డాన్ మాఫియా పూర్తిగా నిర్మూలించబడుతుందని అభివృద్ధి ఫలాలను అందరికి అందించి ప్రజలు భాగస్వామ్యులుగా మారబోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రొంగల గోపి శ్రీనివాస్ , వడ్డి మల్లికార్జున ప్రసాద్, కర్రి నాగిరెడ్డి , తను బుద్ధి సూర్య భాస్కర్, కోన సతీష్,ఎన్ వి బి ఎన్ ఆచారి, ధనాల రామలక్ష్మి, మల్లాడి సత్య వరప్రసాద్, డాక్టర్ మూర్తి, షేక్ సత్తార్ సాహెబ్ బ్, ముద్రగడ సూర్యచంద్ర మోహన్, విన్నకోట శ్రీనివాసరావు, పట్నాల నాగార్జున, సిద్ధాని వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## 13న దళిత వర్క్ షాప్



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: ఈ నెల 13 తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు రాజమహేంద్రవరం స్థానిక ఆనంద్ రీజెన్సీ పందిరి హాలు నందు జరిగే దళిత వర్క్ షాప్ అవగాహన సదస్సు ను జయప్రదం చేయవలసిందిగా కనికర్ల వెస్లీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంనకు దళిత పెద్దలు సదస్సు ప్రారంభికులు శాసనమండలి చైర్మన్ కొయ్య మోషన్ రాజు,ముఖ్య అధితులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత,రాష్ట్ర మహిళా కమిషన్ వాసిరెడ్డి పద్మ ,ఏస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ ఎం సతీష్ చంద్ర విచ్చేయుచున్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కనికర్ల వెస్లీ పిలుపు నిచ్చారు అని,దళిత వర్క్ షాప్ కమిటీ సభ్యురాలు పోసుపో నిరీక్షణ జేమ్స్ ఒక ప్రకటన లో ఆమె తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం



కారంపూడి..మార్చ్11..ప్రజాపాలన.. ప్రతినిధి....మండలం లోని పల్నాడు ఐమాక్స్ సినిమా హాల్ వద్ద ప్రభాస్ సినిమా రిలీజ్ సందర్భంగా ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్కు గురై చనిపోయిన కోటేశ్వరరావు కుటుంబానికి మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి జడ్పీటిసి షేక్. షఫీ మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే తమ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. వైయస్సార్ బీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మృతిని భార్యకు వైయస్సార్ పెన్షన్ సాయం కూడా కల్పిస్తామని ఈ సందర్భంగా జడ్పీటిసి హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామావత్ ప్రమీల బాయ్ తేజ నాయక్, వైసీపీ నాయకుడు పాతూరు రామిరెడ్డి, చల్లా ప్రసాద్ నాలుగు ఎంపీటీసీ సభ్యుడు మేము లింగయ్య, ఎంపీటీసీ సభ్యులు షేక్ షరీఫ్, జొన్నలగడ్డ శ్రీను, షాజహాన్, పఠాన్, జానీ భాష, బ్యాటరీ భాష, మస్తాన్ జానీ, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ కిట్ తో ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య పెరిగింది

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




వికారాబాద్ బ్యూరో 11 మార్చి ప్రజాపాలన : కెసిఆర్ కిట్ తో ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ద్వారా కెసిఆర్ కిట్ కు సంబంధించిన ప్రశ్నావళిని వైద్య ఆరోగ్య శాఖ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక వైద్యునిగా కెసిఆర్ కిట్ గురించి పరిశీలించిన అంశాలు ఏమిటంటే కెసిఆర్ కిట్ అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని వివరించారు. కెసిఆర్ కిట్ కారణంగానే ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. కెసిఆర్ కిట్ వలన ప్రభుత్వ ఆసుపత్రులలో మాతాశిశు మరణాల సంఖ్య తగ్గిందా ? కెసిఆర్ కిట్ రాకముందు మాతాశిశు మరణాల సంఖ్య ఎంత ఉండేది ? ప్రస్తుతం ఎంత ఉన్నది ? భారతదేశంలో మాతాశిశు మరణాల సరాసరి ఎంత ? తెలంగాణలో కెసిఆర్ కిట్ వచ్చిన తర్వాత మాతాశిశు మరణాల సరాసరి ఎంత ? కెసిఆర్ కిట్ వచ్చిన తర్వాత మాతాశిశు మరణాల సంఖ్య ఎంత వరకు తగ్గింది ? ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య పెరిగినప్పటికీ సిజేరియన్ ఆపరేషన్ల ధర ఏమైనా తగ్గిందా ? కెసిఆర్ కిట్ కు సంబంధించిన డబ్బులను ఎన్ని వాయిదాలలో చెల్లిస్తున్నారు ? కెసిఆర్ కిట్ డబ్బులను పిల్లలకు ఇచ్చే టీకాలతో ముడి పెడుతున్నారా ? కెసిఆర్ కిట్ డబ్బులను పిల్లల టీకాలకు ముడిపెడితే ఏ విధమైన ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నారు ? పిల్లలకు ఇచ్చే టీకాలు భారతదేశంలో సగటు ఎంత ? తెలంగాణలో సగటు ఎంత ? ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు అయితేనే కెసిఆర్ కిట్ వర్తిస్తుందనే నియమం అభినందనీయమని అన్నారు. గర్భిణీలు తమ ఇళ్ల నుండి ఆటోలలో, 108, 102 వాహనాలలో ఆస్పత్రులకు వచ్చే క్రమంలో ఆ వాహనాలలోనే కాన్పులు జరుగుతున్నాయి. అలాంటి వారికి కెసిఆర్ కిట్ వర్తిస్తుందా ? లేదా ? వర్తించకపోతే అమలు చేసే ఉద్దేశం ఏదైనా ఉన్నదా ? సంబంధిత మంత్రి తెలపాలని కోరారు. మాత పేరు మీద అకౌంట్ ఓపెన్ చేయించి డబ్బులు వేస్తున్నారు. కొన్ని బ్యాంకులు మినిమమ్ బ్యాలెన్స్ కింద 1,000 రూపాయలు 5,000 రూపాయలు ఉండాలని బ్యాంకు వాళ్ళు చెబుతున్నారు. ఇప్పటివరకు కెసిఆర్ కిట్ కు సంబంధించిన డబ్బులు ఎన్ని ఇచ్చారో వివరాలు చెప్పాలని కోరారు.

వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు కెసిఆర్ కిట్ కు సంబంధించిన డబ్బులు వస్తున్నాయి. కానీ మరి కొందరికి రాలేదని ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. కెసిఆర్ కిట్ డబ్బులు రాని వారికి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

## డిసిసిబి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### మధిర బ్రాంచ్ మేనేజర్ అత్తులూరి మధులిక



మధిర మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు సహకారబ్యాంక్ఆధ్వర్యంలోఖాతాదారులు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ మధిర బ్రాంచ్ మేనేజర్ అత్తులూరి మధులిక కోరారు. శుక్రవారం మధిర పట్టణంలో ఆర్వి కాంప్లెక్స్ వద్ద సహకార బ్యాంకుల ద్వారా ఖాతాదారులకు అందే సేవలను కళాజాత ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాతాదారులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ఇన్సూరెన్స్, నగదు రహిత లావాదేవీలు, బ్యాంకు డిపాజిట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శివరామకృష్ణ నాబార్డు కోఆర్డినేటర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సదస్సును జయప్రదం చేయండి

### పరిరక్షణ జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్

### రేపు 13 న జిల్లా కేంద్రంలో సదస్సు



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 11 (ప్రజాపాలన, ప్రతినిధి) : రాజ్యాంగ పరిరక్షణ వేదిక సదస్సును జయప్రదం చేయాలని, రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ మాట్లాడుతూ ఈనెల 13 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పట్టణములోని ప్రేమల గార్డెన్ లో పరిరక్షణ కమిటీ సదస్సు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం భారత రాజ్యాంగాన్ని సీఎం కేసీఆర్ అధికార అహంకారంతో వద్దు చేయాలని ప్రగల్భాలు పలికారని, దీనికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలనే ఉద్దేశంతో ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు, రాజ్యాంగ పరిరక్షణ కమిటీ కన్వీనర్, మంద కృష్ణ మాదిగ, కో కన్వీనర్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరామ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి దయాకర్, తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ బడుగు బలహీన వర్గాల, పేద అగ్రవర్ణాల ప్రజలందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక కో-కన్వీనర్ రాజీ హైదర్, ప్రణయ్ కుమార్, మారుతి పటేల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### రామడుగు లక్ష్మణ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు



మంచిర్యాల టౌన్,మార్చి11,ప్రజాపాలన: అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం సమావేశం నిర్వహించారు. .అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, ఎ ఓ సురేష్ కు వినతి పత్రం అంజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం వేసి అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అగ్రి గోల్డ్ కంపెనీ 1995లో ప్రారంభించబడింది అగ్రిగోల్డ్ కంపెనీ లో డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయని నమ్మించి డిపాజిటర్ల పేర్లతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయల వరకూ వసూలు చేసి కొన్ని కంపెనీలను ప్రారంభించారని విమర్శించారు. ఆ డబ్బులతో స్థలాలు రీసార్ట్ నిర్మించారు డిపాజిట్ చేసిన డబ్బులు కస్టమర్లకు తిరిగి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా 2015 సంవత్సరంలో అగ్రిగోల్డ్ కంపెనీ మేనేజ్మెంట్ చేతులెత్తేసిందని , మేనేజ్మెంటు ను అరెస్టు చేసి ప్రభుత్వాలు చేతులు దులుపుకుదాన్నరని తెలిపారు. అగ్రిగోల్డ్ సంస్థ వల్ల చనిపోయిన కుటుంబానికి పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించలని డిమాండ్ చేశారు. ఈ నెల 27న ఆదివారం రోజున ఉదయం పది గంటలకు మంచిర్యాల సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,మిట్టపల్లి పౌలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు, లింగం రవి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం తరపున ఏం జీవన్, దేవరాజ్,సుధాకర్, రవి, కమల, సతీష్ , రామారావు , అరవింద్, మోహన్, శ్రీనివాస్, ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కేజీల గ్యాస్ సిలిండర్లు విక్రయం: జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 11 మార్చి ప్రజాపాలన :చౌక ధర దుకాణాలలో వినియోగదారులకు ఐదు కేజీల గ్యాస్ సిలిండర్లను విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ ఎల్పిజి, చౌక ధరల దుకాణాల డీలర్లకు సూచించారు. శుక్రవారం సమావేశ మందిరంలో ఎల్పిజి మరియు చౌక ధరల దుకాణాల డీలర్లతో డిసి ఎస్ఓ డి. రాజేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమలతో కలిసి జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక ధర దుకాణాలను బలోపేతం చేయడానికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్పీజీ డీలర్ల ద్వారా చౌక ధర దుకాణాలకు చిన్న సిలిండర్ల ద్వారా గ్యాస్ సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. చౌక ధరల దుకాణదారులు సిలిండర్లు విక్రయించినట్లు అయితే వాటిపై కూడా లాభాలు వస్తాయని అన్నారు. 14 కేజీల గ్యాస్ సిలిండర్ ఎక్కువ డబ్బులు చెల్లించవలసి ఉంటుందని, చిన్న సిలిండర్ అయితే వినియోగదారులకు ధర అందుబాటులో ఉంటుందని తెలిపారు . చిన్న సిలిండర్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చౌక ధరల దుకాణాల డీలర్ల కు సూచించారు. చిన్న సిలిండర్ల వినియోగం వలసదారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిపై విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల రక్షణ చట్టం-2019 గోడ ప్రతి, బుక్ లెట్ ఆవిష్కరించారు.

## గుట్కా ప్యాకెట్లు పట్టివేత



ఇబ్రహీంపట్నం,మర్చి11( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వేములకుర్తి గ్రామములో పోలీసు వారు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గ్రామం లో గల ఒక కిరాణం షాపు లో ప్రభుత్వం చేత బ్యాన్ చేయబడిన అంబర్ ప్యాకెట్లు మరియు సాగర్ ప్యాకెట్లు, మరియు విమల్ ప్యాకెట్ లు ఎస్ ఆర్ వన్ ప్యాకెట్లు మరియు ఇతర గుట్కా ప్యాకెట్లు లను అమ్ముతుండగా పట్టుకొనీ, ఆ పట్టుకున్న గుట్కా ప్యాకెట్లు వాటి విలువ 14,000/- ఉంటుందని మరియు ఆ పట్టుకున్న గుట్కా ప్యాకెట్లు ను పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నారు ఆ షాపు ఓనర్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఆర్ ఉమసాగర్ తెలిపినారు.

## ప్రగతికి పట్టం కట్టిన 4 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు: కసిరెడ్డి సింధూ రెడ్డి



ప్రజా పాలన (మార్చి 11) శేరిలింగంపల్లి -న్యూస్: ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 4 రాష్ట్రాల ఫలితాలు ప్రగతికి పట్టం కట్టాయని కులాలకు అతీతంగా తీర్పు చెప్పారని బిజెవైఎం రాష్ట్ర నాయకురాలు, చందానగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ కసిరెడ్డి సింధూ రఘునాథ్ రెడ్డి అన్నారు. బిజెపిని ఓడించాలని అబద్ధాలు, అసత్యాలు, కుట్రలు ఎన్ని చేసినా ప్రజల తీర్పు వారికి చెంపపెట్టని అన్నారు. అసత్య ప్రచారాలు, కుల, మత విద్వేషాలను ప్రజలు అధిగమించి సమర్థ పాలనకు ఓటు వేశారని ఈ ఫలితాలతో కొందరి కలలు కల్లలు గానే మిగిలిపోతాయని పంజాబ్ ప్రజలు ఇచ్చిన తీర్పు విలక్షణంగా ఉన్నా, ఆప్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని కసిరెడ్డి సింధూ అన్నారు. ఉత్తర భారత ఫలితాల ప్రభావం తెలంగాణ పై ఉంటుందని, భవిష్యత్ తెలంగాణ బిజెపి దేనిని శ్రీమతి కసిరెడ్డి సింధూ ఈ సందర్భంగా తెలిపారు.

## సబ్ ఇన్స్పెక్టర్ భవానిని మర్యాద పూర్వక కలయిక




మధిర మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధిమధిర రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భవాని ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామ్ సేవ దళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కర్నాటి రామరావు ఆవుల కిరణ్ రొంపిమల్ల సర్పంచ్ షేక్ మదార్ మర్రి రామకృష్ణ పుట్టా పుల్లారావు తదితరులు పాల్గొని అభినందించారు.

## కాకాని శ్రీనివాసరావు తండ్రికి ఘన నివాళి అర్పించిన జడ్పీ చైర్మన్



బోనకల్, మార్చి 11 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని నారాయణపురం గ్రామ టిఆర్ఎస్ నాయకులు కాకాని శ్రీనివాసరావు తండ్రి ఇటీవల మరణించడం తో వారి భౌతికకాయనికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, బోనకల్ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ, టిఆర్ఎస్ నాయకులు తన్నీరు రవి, బోనకల్ మండల టిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్



రాయికల్ ,మార్చి 11( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ రాయికల్ పట్టణంలో 12 వార్డులలో మునిసిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ సంబంధిత వార్డు కౌన్సిలర్ ల తో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ శుక్రవారం నిర్వహించారు కమిషనర్ సంతోష్ కుమార్ పారిశుద్ధ్య కార్మికులతో సంబంధిత సిబ్బందితో ఆర్ పి ల తో వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయించడం బ్లీచింగ్ చ చెల్లించడం రోడ్డు వెంట ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి శుభ్ర చేయించడం ,చెత్తపై వార్డు ప్రజలకు ఆర్ పి సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. వార్డు లో జంక్షన్ల వద్ద ఉన్న మున్సిపల్ మంచినీళ్ళ కుళాయిల వద్ద నీరు నిలువకుండా చేసి బ్లీచింగ్ చేశారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , మున్సిపల్ మేనేజర్ వెంకటి ,కార్యాలయ సిబ్బంది మచ్చ సుదర్శన్ పాల్గొన్నారు .

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## దేశభక్తి

ముందే చెప్పినట్టు మా మల్టీపర్పస్ హైస్కూల్లో 9వ తరగతినుండి ఏ.సి.సి శిక్షణ ఇచ్చారు. అది ఎన్.సి.సి. వంటిదే. ఏ.సి.సి.లో ప్రధమ చికిత్స శిక్షణ కూడా ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చే వాళ్ళు. ఆ సర్టిఫికెట్‌తో చాలా మంది కండక్టరు ఉద్యోగాన్ని సంపాదించుకున్నారు. ఆరెస్సెస్‌లో కమాండ్స్ సంస్కృతంలో వుండేవి. ఏ.సి.సి.లో కమాండ్స్ హిందీలో, ఇంగ్లీషులో వుండేవి. ఏ.సి.సి. ఇన్‌స్ట్రక్టర్‌గా మా క్లాస్ టీచర్ శీలం భూపతి పని చేస్తుండేవాడు. హైస్కూల్‌లో ఆర్.పుల్లయ్య డ్రిల్ మాస్టర్‌గా వుండేవాడు. ఆయన మంచి కవి కూడా.

ఆరెస్సెస్‌లో శాఖకు వచ్చే వాళ్ళు 'నమస్తే సదా వత్సలే, మాతృభూమి త్వయా హిందు భూమే, సుఖం వర్జితోం' అనే ప్రార్ధనని చేసేవాళ్ళం. భారత మాతకి జై, రాణా ప్రతాప్ ధీర్ హై, శివాజీ వీర్ హై మొదలైన నినాదాలు ఇచ్చే వాళ్ళం. దక్ష (అటెన్షన్–సావధాన్), ఆరమ (స్టాండ్‌ఎట్‌ఈజ్–విశ్రమ), ఉత్తిష్ట, ఉపవిశ, దక్షణావృత, అర్ధావృత, వామావృత అని సంస్కృతంలో కమాండ్స్ వుండేవి. తెల్లషర్టు, కాకి నిక్కరు యూనిఫాం. బ్లూకలర్ మహారాష్ట్ర టోపి, లంగోటా, రెండున్నర ఇంచుల బెల్టు అవసరం. నిక్కరు, బెల్టు ఆనాటి పోలీసుల డ్రెస్సుకు సంబంధించినవి. నిక్కరు చాలా వెడల్పుగా కుట్టించాల్సి వుంటుంది. ఉదయం వెదురు లాఠితో కర్రసాము నేర్చుకునే వాళ్ళం, నేర్పేవాళ్ళం.

ఆరెస్సెస్‌లో నాకు బాగా నచ్చిన అంశం దేశభక్తి, త్యాగశీలత, అందరినీ సమానంగా గౌరవించుకోవడం, ఉత్తమ సంస్కారం, క్రమశిక్షణ. ఆటపాటలు, ప్రాపంచిక జ్ఞానం పెంపొందించే చర్చలు కూడా నాకు ఎంతగానో నచ్చిన అంశాలు. జాగృతి, ఆర్గనైజర్ వంటి పత్రికలు, పుస్తకాలు చదవడంతో పాటు అందర్నీ చదివించే వాన్ని. చర్చలు చేసే వాన్ని. ఆ చర్చలు వారి అధ్యయనాన్ని పెంచుతూ వుండేది.

ఆనాడు ఆరెస్సెస్‌లో నేడున్నంత ముస్లిం వ్యతిరేకత లేదు. అది సైద్ధాంతిక అవగాహనకే పరిమితం తప్ప భౌతిక ద్వేష ప్రచారం, ఆచరణ లేదు. అప్పుడు చెప్పిన ముస్లిం వ్యతిరేకత నమ్మడానికి స్థానిక ముస్లింలు నిజాం వారసులమన్నట్టు, రూలింగ్ క్లాస్ వారం అనే ఆధిక్యతను ప్రదర్శిస్తూ దాష్టికం చెలాయించడమే కారణం.

ఆరెస్సెస్ హిందూ జీవన విధానం పట్ల అభిమానం పెంచింది. అది బాల్య, కౌమార, యవ్వన, వృద్ధాప్య, వానప్రస్థ ఆశ్రమాల జీవిత దశలను ఆకర్షింప చేసింది. హిందూ జీవనంలో ఆరు మత శాఖలున్నాయని, హిందూ మతం అనేది ఒక మతం కాదని, ఒక జీవన విధానమని చెప్పేవారు. శైవం, వైష్ణవం, శాక్తేయం, బౌద్ధం, జైనం, నాస్తికత్వం అంటూ ఆరు మతాలు కలిసి హిందూ మతమని చెప్పేవారు. సిక్కులు కూడా హిందూ మతంలో భాగమేనని చెప్పేవారు. కాని ఆ తరువాత విగ్రహారాధనకే ప్రాధాన్యత ఇచ్చారు. నిరాకార, ఏకేశ్వరోపాసనను మాటలకే పరిమితం చేశారు. బౌద్ధం గురించి మౌనం వహించే వారు. కాలక్రమంలో బౌద్ధం పట్ల తీవ్రమైన వ్యతిరేకతను ప్రచారం చేస్తూ వచ్చారు.

మేము పెరుగుతున్న సమాజంలో ముస్లిమ్‌ల భావజాల ఆధిపత్యం ప్రత్యక్షంగా కనపడేది. మసీదుల ముందునుంచి, గోరీల ముందునుంచి బ్యాండు, బాజాభజంత్రీలు కొట్టకూడదని అడ్డుకునే వాళ్లు. అది ఆత్మగౌరవం మీద దెబ్బపడినట్టుగా హిందువులు భావించే వాళ్లు. నేను ఆరెస్సెస్‌లో చెప్పే ముస్లిమ్ వ్యతిరేకతను అంగీకరించడానికి మా ప్రాంతంలోని భౌతిక వాస్తవికతే పునాది.

నైజాం రాజ్యంలో ప్రతి ముస్లిమ్ తానే రాజునని, తమదే రాజ్యమని ప్రవర్తించే వారని తాత, మామ, అమ్మ తదితరులు వారి దౌర్జన్యాలను కథలు, కథలుగా చెపుతుండే వాళ్లు. ముస్లిమ్‌ల దౌర్జన్యం క్రమక్రమంగా తరం మారుతున్న కొద్దీ, ఉర్దూ మీడియం బదులుగా తెలుగు మీడియమ్‌లో చదువుతున్న తగ్గిపోయింది. నా ముస్లిమ్ స్నేహితులు నేను కలిసి చక్కగా స్నేహం చేస్తుండే వాళ్లం. ఆరెస్సెస్ హిందూ సమాజ సంఘటన కోసం ఆవిర్భవించిందని చెప్పే వాళు సంఘటన అనే పదాన్ని ఏకత్రితం చేయడం అనే అర్థంలో వాడేవాల్లు. ఆరెస్సెస్ కార్యకర్తగా పని చేయడానికి అందులో వుండే కార్యక్రమాలు, ఆర్గనైజర్లు కొనసాగించే మానవ సంబంధాలు కారణం.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

## జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

**ఎస్.వో లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**




మంచిర్యాల టౌన్, మార్చి11, ప్రజాపాలన: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ. మంచి ర్యాల జిల్లాలోని కస్తూర్బా విద్యాల యాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. గత విద్యాసంవత్సరం నుంచి నేటి వరకు విద్యార్థులకు ఉచితంగా అందించే టువంటి నోట్ బుక్స్, యూని ఫాంలు,కిట్లు ఇప్పటివరకు అందించలేదని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం పూర్తి స్థాయిలో అందడం లేదు. ప్రతి కస్తూర్బా విద్యాలయాల్లో త్రాగు నీటి కొరకు ఆర్వో వాటర్ ప్లాంట్ లేకపోవడం వల్ల విద్యార్థులకు త్రాగు నీరు మౌళిక వసతుల సమస్య ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల పైన పర్యవేక్షణ చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధా, శ్రీధర్,వాసు,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సాగు భూముల్లో పరిశ్రమలు స్థాపించరాదు

**మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**





వికారాబాద్ బ్యూరో 11 మార్చి ప్రజాపాలన : సాగు భూముల్లో పరిశ్రమలు స్థాపించరాదని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మోమిన్పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామానికి వెళ్ళి రైతులతో మాట్లాడి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సుమారు1300 ఎకరాల అసైన్మెంట్ భూములలో రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. రైతులకు తెలియకుండా సాగు చేసుకుంటున్న భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం, అధికారులు కలిసి ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు అక్రమంగా కట్టబెట్టడం హేయమైన చర్య అని విమర్శించారు. దాదాపు 20 సంవత్సరాల నుండి ఈ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు అన్యాయం చేస్తున్నారని రైతులందరు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఎన్కతల గ్రామాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి వారి తరపున కొట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఫ్యాక్టరీలు పెట్టడానికి రైతుల భూములు ఒక్క గుంట కూడా అక్రమంగా ప్రభుత్వం తీసుకొనే ప్రయత్నం చేయొద్దని హితవు పలికారు. అలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలిసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమలు ఏర్పాటుకు కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకం కాదని కానీ వ్యవసాయానికి పనికి రాని భూముల్లో ఏర్పాటు చేస్తే బాగుటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, మండల కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు, వివిధ మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు సంబురాలు...



సారంగాపూర్, మార్చి 11 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల కేంద్రంలో సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం సాదించిన సందర్భంగా బీజేపీ నాయకులు బాణసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ అఖండ మెజారిటీ అందించిన యూపీ గోవా మణిపూర్ మరియు ఉత్తరాఖండ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరబోతుందని ఆశాభావం వ్యక్తం చేసి కేసీఆర్ అవినీతి పాలన అంతం కబోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బద్దెల గంగరాజం ధీటి వెంకటేష్ కంచర్ల నరేష్ నగేష్ రాఘవేంద్ర చొప్పరి రాజు నిమ్మల ఉదయ్ పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ సిబ్బంది పర్యవేక్షణ




మధిర మార్చి 11 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండలం లో రూరల్ గ్రామాల్లో శుక్రవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున గత 7వ తేది నుండి నడుస్తున్న మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమంను పిహెచ్సి మాటూరు పేట పిహెచ్సి దెందుకు రు పరిధి లో వైద్య అధికారులు డా వెంకటేష్ డా శశిదర్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది ద్వారా కొన సాగుతున్న సార్వత్రిక సంపూర్ణ వ్యాది నిరోధక టీకాలు పిల్లలు ను గుర్తించి వేసేకార్యక్రమం ను శుక్రవారం ఉదయం ప్రపంచఆరోగ్య సంస్థ కన్సుల్టేన్ట్ ఎస్కే రియాజ్ అబ్దుల్ మధిర టౌన్లో దెందుకు రు పిహెచ్సి పరధి లో కి వచ్చే మధిర 2 హెల్త్ సబ్ సెంటర్ క్రింద మధిర సిపిఎస్ స్కూల్ ఐసిడీస్ కేంద్రం నందు నడుస్తున్న మిషన్ ఇంద్ర ధన్స్ కార్యక్రమం తనకి చేసి సిబ్బందికిపసూచనలుఇచ్చారు. 100%వ్యాది నిరోధక టీకాలు లక్ష్యాలు పూర్తి చేయాలనీ సూచించారు. ఇల్లెందులపాడు కిసాన్ కోల్డ్ స్టోరేజ్ లో ఉన్న శ్రీకాకుళం మిర్చి యార్డ్ కూలీల పిల్లలు ను గుర్తించి వారికీ సంపూర్ణ టీకాలు వేసారో లేదో తల్లీ తండ్రులను అడిగి తెలుసు కున్నారు. అదే విధంగా ఆత్కూర్ క్రాస్ రోడ్ లో ఉన్న సంచార జాతుల వారి కుటుంబంలను కలిసి పిల్లలు కు టీకాలు సంపూర్ణ ము గా వయసు ప్రకారం వేయించే బాధ్యత ప్రతి తల్లి తండ్రి శ్రద్ద తీసుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో %ష్ట్రశీ% కన్సుల్టంట్ వెంట పిహెచ్సి బోనకల్ సీనియర్ హెల్త్ సూపర్ వైజర్ మందా దానయ్య పిహెచ్సి దెందుకూరు హెచ్ఈఒ సన గోవింద్ హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య పిహెచ్సి మాటూరు పేట హెల్త్ విజిటర్ మరియా రాణి ఎఎన్ఎమ్ లు వి విజకుమారి సరస్వతి విజయ్ లక్ష్మి ఆశ కార్యకర్తలు శ్రీదేవి మార్థమ్మ దివ్య పాల్గొన్నారు.

## రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా నీళ్లు ఇవ్వాలి

**ఎన్ ఎస్ పి డీఈ కి మండల బిజెపి నాయకులు వినతిపత్రం**




బోనకల్ ,మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని ఆళ్లపాడు గోవిందపురం మేజర్, పెద్దభిరువల్లి కలకోట నారాయణపురం రాపల్లి మేజర్ గ్రామాల ఎన్ ఎస్ పి సాగర్ కాలువ నీళ్లు రాక మొక్కజొన్న, పెసర పంటలు ఎండి పోతున్నాయని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న బోనకల్ మండల బీజేపీ నేతలు , కొంతమంది రైతులు బోనకల్ ఎన్ ఎస్ పి డి ఈ శ్రీనివాసరావు దృష్టి కి తీసుకువెల్లినారు. వారు తక్షణం స్పందించి లస్కర్ ని తీసుకువెళ్లి ఆళ్లపాడు మేజర్ కాలువ కి నీళ్లు వచ్చేలా మాపై అధికారులు ఎస్ఈ, సిఈ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రైతులు మిర్చిసాగుసేసి దిక్కుమాలిన వైరస్ వల్ల బాగా నష్ట పోయారని, మొక్కజొన్న పంట చేతికి వచ్చే సరికి నీరు అందక పొలాలు ఎండిపోయి నష్టపోతున్నారని, కనీసం 20 రోజులు పాటు నీళ్ళని అంతరాయం లేకుండా ఇవ్వాల్సిందిగా నేతలు కోరారు. దీనివల్ల దిగువపంట పొలాల్లోకి నీరు అందుతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, వజ్రాల మల్లచారి , గుగులోత్ నాగేశ్వరావు, తాళ్లూరి సురేష్, జంపాల రవి, కాలసాని పరశురాం బిజెపి యువ నాయకులు బిపి నాయక్, మరీదు పరశురాముడు, బంధం నాగేశ్వరావు, ఏనుగు సుమన్, బంధం వెంకటేశ్వర్లు, గంగుల నాగేశ్వరావు , ఇటికల సైదేశ్వర రావు, జిడుగు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## వైరాలో నాసిరకంగా డ్రైనేజీ నిర్మాణాలు..



వైరా : డ్రైనేజీలు నాసిరకంగా నిర్మిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైరా ప్రధాన రహదారి పక్కన ఉన్న దుకాణాలను తొలగించారు. ఈ నేపథ్యంలో నూతనంగా డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. ఈ పనులను సదరు కాంట్రాక్టర్ డ్రైనేజీ నాసిరకంగా నిర్మిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిమెంటు, ఇనుపచువ్వ లేకుండానే తూతూమంత్రంగా పనులు చేపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా డ్రైనేజీ అక్కడక్కడా పగుళ్ళ ఏర్పడుతున్నాయి. లక్షలాది నిధులతో చేపడుతున్న ఈ పనులు నాసిరకంగా చేపడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కల్పించుకొని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా డ్రైనేజీని నాణ్యతతో నిర్మించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## సిరిపురం ఎస్సీ స్మశాన వాటికకు మహర్దశ



మధిర మార్చి 11 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండలం సిరిపురం గ్రామంలో శుక్రవారం నాడు స్మశానం వాటికలో ఒక గది నిర్మాణం ఆర్చి తో ఎదర పహరి నిర్మాణం. ఈ రోజు స్మశాన వాటిక లోని స్థలాన్ని పరిశీలించిన స్థానిక నాయకులు, ఎస్సీ కుల సంఘ పెద్దలు. ఈనెల 14న జడ్పీ చైర్మన్ చే శంకుస్థాపనకు శ్రీకారం. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలోని ఎస్సి స్మశానవాటిక కు మహర్దశ కలగనుంది గత 20 సంవత్సరాల నుండి ముళ్ల కంపలతో అస్తవ్యస్తంగా ఉండటంతోపాటు చనిపోయిన వారి బంధువులు స్థానాలు చేసేందుకు కనీసం ఒక గది కూడా ఇప్పటివరకు లేకపోవడం గమనార్హం. స్మశాన వాటిక దుస్థితిని స్థానిక కుల సంఘ పెద్దలు లు స్థానిక టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ చావా వేణు బాబు, మరియు సర్పంచ్ పెద్ద బుచ్చయ్య, ఎంపీటీసీ నం ద్రు కుమారి విజయ రావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారికి ఎస్సీ స్మశాన వాటిక పరిస్థితి వివరించడంతో వెంటనే స్పందించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు స్మశాన వాటిక అభివృద్ధికి ముందుగా జడ్పీ నిధుల నుండి 5 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించి నిధులను విడుదల చేయించారు.

## అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్**



వికారాబాద్ బ్యూరో 11 మార్చి ప్రజాపాలన : అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కాంట్రాక్టర్లను కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్లో కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రారంభం కానీ పనులను వెంటనే ప్రారంభించి, నాణ్యత ప్రమాణాలు తు.చ. తప్పకుండా పాటించాలని సూచించారు. సకాలంలో పనులు పూర్తి చేసి వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కాంట్రాక్టర్లను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన కాంట్రాక్టర్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చైర్ పర్సన్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## నిరుద్యోగార్థుల పాలిట కల్పతరువు నోటిఫికేషన్

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్**



వికారాబాద్ బ్యూరో 11 మార్చి ప్రజాపాలన : నిరుద్యోగార్థుల పాలిట కల్పతరువు ఉద్యోగ నోటిఫికేషన్ లని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగార్థి ఉద్యోగ నోటిఫికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ 91,147 వేల ఉద్యోగాలు నియామక ప్రకటన చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. నీళ్లు నిధులు నియామకాలు సాధనే లక్ష్యంగా ఉద్యమ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడిగా తాను ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నానని వివరించారు. 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే కేటాయిస్తామని సీఎం కేసీఆర్ నిరూపించుకున్నారని పేర్కొన్నారు. ఉద్యమ పోరాటంలో మృతి చెందిన కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హాజి ,గురువీర్, మానిక్, మహిపాల్ లు పాల్గొన్నారు.

# అమ్మదాంగా .. నీలో ఈ యాంగిల్ కూడా ఉందా!



తెలుగులో ముందువరుసలో ఉన్న గేయరచయితలలో అనంత శ్రీరామ్ కనిపిస్తాడు. ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి నేరుగా ఇండస్ట్రీకి వచ్చిన కుర్రాడు తను. ఒక వైపున సిరివెన్నెల సీతారామశాస్త్రి .. మరో వైపున చంద్రబోస్ తమ కలాన్ని పరుగులు తీయిస్తున్న సమయంలో అనంత శ్రీరామ్ ఎంట్రీ ఇచ్చాడు. సాధారణంగా ఇంగ్లిష్ మీడియం చదువులు .. ఇంజనీరింగ్ కుర్రాళ్లు అంటే సహజంగానే కాస్త తెలుగు మీద పట్టు తక్కువగా ఉంటుంది. కానీ అనంత శ్రీరామ్ ఒక వేదిక మీద తన మాటల్లో ఒక్క ఆంగ్ల పదం కూడా దొర్లకుండా మాట్లాడి అందరినీ ఆశ్చర్యపరిచాడు. కుర్రాడిలో తెలుగు పాళ్లు చాలా ఎక్కువే అనుకునేలా చేశాడు. అనంత శ్రీరామ్ మంచి భావావేశం ఉన్న యువకుడు. ప్రేమ పాటలను చాలా తేలికైన పదాలతో .. లోతైన అర్థాలతో రాయడం ఆయన ప్రత్యేకత. ఇప్పటి పాటల్లో సాహిత్యం పెద్దగా కనిపించడం లేదండీ .. అన్నీ పొడిపొడిగా అక్షరాలు పేర్చేయడం తప్ప అనుకునేవారికీ అనంత శ్రీరామ్ పాటల్లో మనసుకు పట్టుకునే పదాలు .. హృదయాన్ని తాకే భావాలు కనిపిస్తాయి. ఇండస్ట్రీకి వచ్చిన చాలా తక్కువ సమయంలోనే ఆయన తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. స్టార్ హీరోలు సైతం అనంత శ్రీరామ్ తో పాటలు రాయిస్తే బాగుంటుందని సిఫార్స్ చేసే స్థాయికి చేరుకున్నాడు. చాలా చిన్న వయసులోనే ఎంట్రీ ఇచ్చిన అనంత శ్రీరామ్ కలం నుంచి ఇప్పటికే వందల పాటలు వచ్చాయి. అనంత శ్రీరామ్ మంచి పాటకారి .. మాటకారి అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా తనలో ఒక ఆటకారి కూడా ఉన్నాడనే విషయాన్ని ఆయన బయటపెట్టాడు. జీ టీవీవారు 'సరిగమప' అనే ఒక మ్యూజికల్ షోకి అనంత శ్రీరామ్ జడ్జిగా వ్యవహరిస్తున్నాడు. ఆ షో ఆనవాయితీ ప్రకారం ఒక డాన్స్ తో ఆయన ఎంట్రీ ఇచ్చాడు. రాముడు మంచి బాలుడులా కనిపించే ఆయన ఎంట్రీ చాలా డీసెంట్ గా ఉంటుందనే అంతా అనుకున్నారు. కానీ అనంత శ్రీరామ్ అందరి అంచనాలను తారుమారు చేసి పారేశాడు. ఒక్కసారిగా తన కాళ్లకు .. చేతులకు పని చెబుతూ స్టేజ్ పై బొంగరంలా తిరిగిపోయాడు. నిజానికి ఆయన చేసిన ఫీట్ చాలా కష్టమైంది కూడా. అయితే ఈ షో కోసం అది ఆయన నేర్చుకున్నది కాదు. ఆల్రెడీ ఆయనకి ఇందులో మంచి ప్రావీణ్యం ఉన్నట్టుగానే కనిపించింది. ఇంజనీరింగ్ కాలేజ్ లో ఉన్నప్పుడే ఆయన ఇందులో ప్రవేశాన్ని సంపాదించి ఉంటాడు. ఇంతకాలంగా తనలో నిద్రాణంగా ఉన్న ఈ టాలెంట్ ను ఈ షో ఒక్కసారిగా తట్టిలేపింది. ఈ ప్రోగ్రామ్ కి సంబంధించిన ప్రోమో చూసిన వాళ్లంతా 'అమ్మ అనంత శ్రీరామా .. ! నీలో ఇంత బీభత్సమైన యాంగిల్ కూడా ఉందా? అంటూ షాక్ అవుతున్నారు.

# ఆర్ఆర్ఆర్ కోసం ఎవరు ఎంత రెమ్యునరేషన్ తీసుకున్నారంటే?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్, జూనియర్ ఎన్టీఆర్‌లు హీరోలుగా, టాలీవుడ్ దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం "ఆర్ఆర్ఆర్". కరోనా కారణంగా ఇప్పటికే పలుమార్లు వాయిదాపడుతూ వస్తున్న ఈ చిత్రం మార్చి 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. అయితే రిలీజ్ దగ్గరపడుతుండడంతో ఈ సినిమా కోసం ఎవరెవరు ఎంతెంత రెమ్యునరేషన్ తీసుకున్నారో అనే విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలో కొమురం భీమ్ పాత్రలో నటించిన ఎన్టీఆర్, అల్లూరి సీతారామరాజు పాత్రలో నటించిన రామ్ చరణ్ ఇద్దరు చెరో 45 కోట్ల చొప్పున రెమ్యునరేషన్‌గా తీసుకున్నారని, ఈ మూవీలో కీలక పాత్రలో నటించిన బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగణ్ 25 కోట్ల రూపాయలు, అలియాభట్ 9 కోట్ల రూపాయలు తీసుకున్నట్టు తెలుస్తుంది. ఇక దర్శకుడు రాజమౌళి ఈ సినిమాకు గాను తనకు, తన కుటుంబ సభ్యులకు ప్యాకేజీ తీసుకోవడంతో పాటు లాభాల్లో 30 శాతం వాటా తీసుకోబోతున్నాడట. మరోవైపు శ్రియ శరన్, సముద్రఖని కూడా భారీగానే రెమ్యునరేషన్ ఇచ్చారని, వీరితో పాటు మ్యూజిక్ డైరెక్టర్, ఫైట్ మాస్టర్, కెమెరా, మేకప్ లాంటి విభాగాలకు కూడా బాగానే ముట్టచెప్పినట్టు తెలుస్తుంది.

# పూజాపై నోరు మెదపలేదేమి డార్లింగ్?



ప్రేరణతో విక్రమాదిత్య లవ్ స్టోరీ ఎలా ఉండనుందో ఆడియెన్ రాధేశ్యామ్ లో చూడబోతున్నారు. నిన్నటి సాయంత్రం ప్రివ్యూలతో ప్రపంచవ్యాప్తంగా రాధేశ్యామ్ సందడి స్టార్ట్ కాగా.. నేటి ఉదయం నుంచి షోలు పడుతున్నాయి. సినిమా ఎలా ఉందో తెలియాలంటే.. మధ్యాహ్నానికి తుపాకీలో రివ్యూ చదివేయొచ్చు. అదంతా సరే కానీ.. ఇప్పటికీ ప్రభాస్ డార్లింగ్ ఇంటర్వ్యూలతో తన సినిమాని ప్రచారం చేస్తూనే ఉన్నారు. అయితే ఈ ప్రచారంలో మాత్రం ఎక్కడా పూజా గురించి ప్రభాస్ ప్రస్థావించడం లేదు. అంతా కామ్ గా ఇతర విషయాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టడం ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా రాజమౌళితో ఇంటర్వ్యూలోనూ ప్రభాస్ ఇలానే చేశారు. ప్రస్తుతం టాలీవుడ్ లో నంబర్ వన్ హీరోయిన్ గా వెలిగిపోతున్న ట్యాలెంటెడ్ పూజా గురించి ఎక్కడా హైలైట్ చేయలేదు. రాధే శ్యామ్ ని ప్రమోట్ చేయడానికి రాజమౌళి ప్రభాస్ తో చేసిన స్పెషల్ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో పూజా హెగ్డేపై ఏదైనా చెబుతాడేమోనని అంతా భావించినా కానీ అది జరగలేదు. దీంతో ప్రేరణతో విక్రమాదిత్యునికి ఎక్కడ పొసగలేదు! అన్న గునగున మరోసారి మొదలైంది. నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉందని.. లవ్ స్టోరీని చిత్రీకరించిన విధానం చాలా అద్భుతంగా ఉందని రాజమౌళి ప్రశంసించినందుకు ప్రభాస్ సంతోషించినా కానీ ప్రేరణ ప్రస్థావన మాత్రం అస్సలు తేలేదు. పైగా దర్శకుడు రాధా కృష్ణ పనితనం బావుందని కితాబిచ్చాడు. పూజా హెగ్డే గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ఆశ్చర్యపరిచింది. అంటే కావాలనే డార్లింగ్ ఇలా చేస్తున్నాడా? అన్న సందేహం వ్యక్తమైంది. ఈ చిట్ చాట్ లో ఎక్కువగా ఇతర విషయాలపైనే డార్లింగ్ ఎక్కువ ఫోకస్ చేశారు. చివరికి కంగనా రనౌత్ తో జ్యోతిష్య అనుభవం మొదలు మగధీర గురించి.. రాజమౌళి పాతాల గురించి మాట్లాడారు తప్ప పూజా గురించి ప్రస్థావించలేదు. ఇక రాధేశ్యామ్ వరకూ వస్తే రాధాకృష్ణ గురించి పొగిడాడు. యువి సంస్థను ఆకాశానికెత్తేశాడు కానీ పూజానే ఎందుకని డార్లింగ్ లైట్ తీస్కున్నాడో అర్థం కానిది. ఇటీవల ప్రమోషనల్ ఈవెంట్లో ప్రభాస్ చెంతనే కూచున్నా ఇద్దరి మధ్యా ఏమంత కెమిస్ట్రీ కనిపించడం లేదని అంతా భావించారు. ఇప్పుడు మళ్లీ ప్రూఫ్ దొరికింది. అప్పట్లోనే పూజాతో ప్రభాస్ కి గుస్సా నడుస్తోందన్న ప్రచారం సాగినా మధ్యలో పూజా ప్రమోషన్ కి రావడంతో అంతా సద్దుమణిగిందనే భావించారు. కానీ ఇప్పుడు మరోసారి ఇలా డౌట్ రాజేసారు డార్లింగ్.

ఆ పాటలో ప్రేరణతో కెమిస్ట్రీ అదుర్స్

బయట ఎలా ఉన్నా కానీ డార్లింగ్ కి పూజాతో ఆ సాంగ్ లో కెమిస్ట్రీ అదుర్స్ అన్న కితాబు అందుతోంది. రాధే శ్యామ్ పాట మెయిన్ ఇష్క్ మే హూన్ ఆద్యంతం రక్తి కట్టిస్తోంది. ముఖ్యంగా ప్రభాస్ – పూజా హెగ్డేల ప్రణయం భూకంపానికి కారణమేంటో కనుగొనాలి అనిపించేంతటి ఉత్కంఠను ఈ పాటలో ఆవిష్కరించారు. విడుదలకు ముందు మెయిన్ ఇష్క్ మే హూన్ అనే కొత్త పాట విడుదల కాగా వైరల్ గా దూసుకెళుతోంది. ఈ మ్యూజికలో వీడియోలో ప్రభాస్ – పూజా హెగ్డే పాత్రలు ఆద్యంతం రక్తి కట్టించాయి. విక్రమాదిత్య– ప్రేరణల ప్రేమకథ ఈ పాటను చూశాక ఎంతో ఆసక్తిని పెంచింది. ప్రేమ వికాసంతో మొదలై చివరికి విధ్వంసానికి దారి తీస్తుంది.. అయితే దీనిని ముందే గ్రహిస్తాడు విక్రమాదిత్య. విక్రమాదిత్య చెప్పినట్లుగా భూకంపం లాంటి విపత్తే సంభవిస్తుందని అర్థమవుతోంది. హస్త సాముద్రిక నిపుణుడిగా ప్రభాస్ మరో లెవల్ నటన ప్రదర్శిస్తే అతడి ప్రేమికురాలిగా పూజా ఎంతో అందంగా ఒదిగిపోయింది. మూవీ ఎలా ఉందో సమీక్ష కోసం తుపాకీని అనుసరించండి.

# పవన్ "భవదీయుడు భగత్ సింగ్" పై లేటెస్ట్ బజ్.!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లేటెస్ట్ సినిమా "భీమ్లా నాయక్" ఇప్పుడు థియేటర్స్ లో మూడో వారం లోకి ఎంటర్ అయ్యి మంచి రన్ తోనే వెళుతుంది. ఇక ఈ సినిమా రిలీజ్ అయ్యిన తర్వాత పవన్ మరో రీమేక్ టేకప్ చేస్తారని టాక్ ఉంది కానీ దానికి ముందు ఆల్రెడీ కమిట్ అయ్యిన సినిమాలపై లేటెస్ట్ బజ్ తెలుస్తుంది. వాటిలో తన బ్లాక్ బస్టర్ దర్శకుడు హరీష్ శంకర్ తో ప్లాన్ చేసిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం "భవదీయుడు భగత్ సింగ్" ఒకటి. వీరి కాంబో నుంచి అనౌన్స్ చేసిన రెండో సినిమా కావడంతో దీనిపై ఒక్కసారిగా భారీ హైప్ స్టార్ట్ అయ్యింది. మరి ఈ సినిమాపై నే లేటెస్ట్ గా ఇంట్రెస్టింగ్ టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలో పవన్ ఒక ప్రొఫెసర్ గా కనిపిస్తారని ఇది వరకే టాక్ ఉండగా ఇపుడు అది దాదాపు నిజమే అని తెలుస్తుంది. మరి దీనిపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అదివ్వనుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించనున్నారు.



# అందాల అనూ ఎన్నాళ్లని ఇంకా ఫాంటసీలో?



అందానికి అందం .. ప్రతిభ ఉండీ అవకాశాలు అందుకోవడంలో తడబడుతుంటారు కొందరు నాయికలు. ప్రతిభ తో మెప్పించినా రేసులో వెనకబడిన మల్లూబ్యూటీ అను ఇమ్మాన్యుయేల్. నా పేరు సూర్య– అజ్ఞాతవాసి చిత్రాలు ఆశించిన విజయాల్ని ఇవ్వకపోవడంతో తీవ్ర నిరాశకు గురైంది. ఆ తర్వాత కొంత గ్యాప్ తీసుకుని ఇప్పుడు తిరిగి యువహీరోల సరసన నటిస్తోంది. ఇటీవల వరుస షూటింగులతో బిజీగా ఉందని కబురందినా కానీ ఇవన్నీ విడుదలకు దూరంగానే ఉన్నాయి. ఇతర నాయికల మాదిరిగానే అనూ గ్లామర్ ఎలివేషన్ తో ఇన్ స్టా ఫోటోషూట్లు వేడెక్కిస్తున్నాయి. తనలో దాగి ఉన్న హీట్ ని బయటి జనంపైకి తీస్తోంది. నిరంతరం అల్ట్రా మోడ్రన్ లుక్ తో కవ్వించేస్తోంది. తొలి నుంచి స్వదేశీ సంస్కృతికి దూరంగా గల్ఫ్ లో పెరిగిన అనూ.. తరుచూ మోడ్రన్ అవతార్ లో కనిపించడానికి ఇష్టపడుతుంది. ఇక సినిమాల్లో దోరదోర అందాల్ని ఆరబోయడం తనకు కొత్త కాదు కానీ.. ఫోటోషూట్లలో మాత్రం మరీ అంతగా హద్దు మీరలేదు. కానీ అనూలో ఏదో తెలియని మార్పు కనిపిస్తోంది. మునుపటితో పోలిస్తే కాస్త హాట్ కంటెంట్ పై ఫోకస్ చేసింది. తనలోని అన్నర్ అందాలను అనూ ఆవిష్కరిస్తోంది. తాజాగా అనూ షేర్ చేసిన ఫోటో ఎంతో క్యూట్ గా లవ్ లీగా ఆకట్టుకుంటోంది. క్యాజువల్ వేర్ అయినా పొట్టి ఫ్లోరల్ పరికిణీ తరహాలో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. కెరీర్ విషయానికి వస్తే... ఆర్.ఎక్స్ 100 ఫేమ్ అజయ్ భూపతి తెరకెక్కించిన మహా సముద్రంలో నటించింది. కానీ రిజల్ట్ మరోసారి తీవ్రంగా నిరాశపరిచింది. అలాగే అంతకుముందు అల్లుడు అదుర్స్ తోనూ ఫ్లాప్ అందుకున్న సంగతి తెలిసిందే. కెరీర్ ఆరంభంలోనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఛాన్స్ అందుకున్నా ఏవీ కలిసి రాలేదు. ఇంకా బన్ని– నాగతన్య– గోపీ చంద్ సరసన నటించింది. అవన్నీ పెద్ద ఫ్లాపులు అయ్యాయి. ప్రస్తుతం అల్లు శిరీష్ సరసన ఓ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇది లివిన్ రిలేషన్ షిప్ నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించే చిత్రం కావడంతో అనూకి నటించే స్కోప్ దక్కింది. ఈ సినిమా థియేటర్లలోకి ఎప్పుడు రానుందో ఇంకా అధికారికంగా తెలియాల్సి ఉంది.

# రాధే శ్యామ్ "మ్యూజికల్ ఆఫ్ ఏజ్స్" కి 20 మిలియన్ వ్యూస్!




యంగ్ రెబల్ స్టార్, పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటిస్తున్న సరికొత్త చిత్రం రాధే శ్యామ్ విడుదల కి సిద్దం అవుతోంది. యూ వీ క్రియేషన్స్ పతాకంపై భారీ బడ్జెట్ తో తెరకెక్కించిన ఈ చిత్రం కి రాధా కృష్ణ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియోలు, పాటలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ చిత్రం కి నుండి విడుదల అయిన మ్యూజికల్ ఆఫ్ ఏజెస్ కి యూ ట్యూబ్ లో ఇప్పటి వరకూ అన్ని బాషల్లో 20 మిలియన్స్ కి పైగా వ్యూస్ వచ్చాయి. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మార్చ్ 11 వ తేదీన భారీగా విడుదల కానున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989